RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక : 313 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | ఆదివారం, జూన్, 1, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 2 | ISSUE NO : 313 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Sunday, June,1,2025 | PAGES : 8 RS : 4 /- |



## కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

**కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు**
**నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా**
**బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ**
**ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం**
**తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ - నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్,మే31,తెలంగాణ దిశ:** కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన ' తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్,ఆచార్య జయశ ంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు.



## రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,మే 31,తెలంగాణ దిశ: రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## అఖిల్ అక్కినేని పెళ్లి.. సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాన్ని అందించిన నాగార్జున దంపతులు

హైదరాబాద్,తెలంగాణ దిశ: టాలీవుడ్ స్టార్ ఫ్యామిలీలలో ఒకటైన అక్కినేని ఇంటా మరోసారి పెళ్లిబాజాలు మోగనున్నాయి. గతేడాది నాగార్జున పెద్ద కొడుకు నటుడు నాగచైతన్య-శోభితా పెళ్లి జరుగగా.. తాజాగా అతడి చిన్న కొడుకు అఖిల్ కూడా పెళ్లి చేసుకోబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరుగగా.. జూన్ 6న పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

- వారితో ప్రజలకు ఏం ఉపయోగం
- కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
- సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సిఎం రేవంత్
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



కరీంనగర్,మే 31,తెలంగాణ దిశ: భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఆర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజేపి తో కలవాలని చూసినప్పడే దగ్గరికి రానివ్వలేదు..

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

**అధ:పాతాళానికి వెళ్తున్న గురుకులాలు**
**ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష**
**బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,మే 31,తెలంగాణ దిశ:** ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ:పాతాళానికివెళ్తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు.



## దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు ఏడు మరణాలు నమోదు

న్యూఢిల్లీ,మే 31: దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

## తెలంగాణ గుండెపై గులాబీ



## కుంపటి..!

హైదరాబాద్హైదరాబాద్,మే 31,తెలంగాణ దిశ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగు తోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు.



## రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

- సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
- ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పడూ తప్పపట్టలేదు
- రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే 31,తెలంగాణ దిశ: చైనా ,పాకిస్థాన్‌తో ముప్ప నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరే షన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహిం చారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయా యా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయి ందని సీడీఎస్ అనిల్ చౌహాన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు

## - జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ కలెక్టరేట్, మే 31, (తెలంగాణ దిశ)** :జిల్లాలో జూన్ 3 నుండి జరిగే గ్రామ రెవెన్యూ సదస్సుల పై డిఆర్ఓలతో కలిసి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి అవసరమైన సలహాలను సూచనలు చేశారు. ఈ సమావేశంలో విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా నిర్వహించాలనే ప్రక్రియను వివరంగా తెలియజేసారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామంలో ఒకరోజు ముందుగానే గ్రామ ప్రజలకు తెలియజేయాలని, వారి అర్జీలతో పాటు సంబంధిత డాక్యుమెంట్ల కాపీలను అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏవిధమైన అర్జీ అనే అంశాన్ని అర్జీల ఫారమ్ లలో నిర్దేశిత కాలమ్ లలో తప్పనిసరిగా కోడ్ చేయాలన్నారు. కేటగిరిల వారిగా అంశాలను పరిశీలించి అర్జీలను వెంట వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. ల్యాప్ టాప్ లు, స్టేషనరీ, ప్రింటర్లను, త్రాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులకు సరిపడా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీలలో సర్వే నంబర్లను, భూ విస్తీర్ణం, ఏ విధంగా సంక్రమించింది అనే భూ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అర్జీలను ముందుగా ధరణీలో ఉన్నదా లేదా అనే అంశాన్ని ముందుగా పరిశీలించాలన్నారు. అర్జీలకు అవసరమైన రసీదులను దరఖాస్తుదారులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అవసరమైన మేరకు నోటీసులు జారీ చేయాలని, క్షేత్రస్థాయి పరిశీలనలు చేయాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం సదస్సులో వచ్చిన దరఖాస్తుల పై నివేదిక తప్పనిసరిగా అందించాలన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కూడా గుర్తించి వాటిని ప్రభుత్వ పరమయ్యే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో ఏవైన సందేహాలుంటే ఆర్డిఓలను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, తహాసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## - కాప్రా మండల రెవిన్యూ ఇన్ స్పెక్టర్ రమేష్






**కాప్రా, మే 31, (తెలంగాణ దిశ)** :భారత రాజ్యాంగం ద్వారా లభించిన పౌర హక్కులపై ప్రతీ పౌరుడికి అవగాహన ఉండాలని కాప్రా మండల రెవిన్యూ ఇన్ స్పెక్టర్ రమేష్ సూచించారు. శనివారం కాప్రా గాంధీనగర్ లో పౌర హక్కుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతీ పౌరుడు సమానంగా, చట్టం ముందు సమాజం లో గౌరవంగా ఉండటానికి హక్కులు కలిగి ఉంటారని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం ప్రతి నెల చివరి రోజున జరుపుతారని అన్నారు. పౌర హక్కులపై అవగాహనా కలిగి ఉండటం ద్వారా సమాజంలో ప్రతీ ఒక్కరు సమానత్వభావంతో, సమాజంలో వివక్షతను ఎదుర్కోకుండా గౌరవంగా బ్రతకడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి. సత్యనారాయణ మాట్లాడుతూ గాంధీనగర్ లో పౌరహక్కుల అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి అవగాహనా సమావేశాలు నిర్వహించడం ద్వారా పౌరులు సమాజంలో అభద్రతా - వివక్ష- ఆత్మనూన్యతా భావం తొలగి స్వేచ్ఛా, సమానత్వంతో ఆత్మ స్థైర్యం తో జీవించగలరని తెలిపారు. కుల- మత-ప్రాంత వైరుధ్యాలు- విద్వేషాలు తొలగి పౌరులు ఐకమత్యంతో దేశ అభ్యున్నతి కోసం పాటుపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ వాసులు, యువజన సంఘం సభ్యులు జి. కార్తీక్, జి. శ్రీకాంత్, డి. లక్ష్మీ నారాయణ, టి. సిద్దూ, డి. దినేష్, జె. గౌతమ్, రాజు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రక్ష సీఎం సహాయనిధి





**కుత్బుల్లాపూర్, మే 31, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ ఎన్ఎల్ బి నగర్ ప్రాంతానికి చెందిన వీర వీరరాజు (59), ఆర్. బిక్షపతి (58) లకు రూ. 4.35 లక్షల విలువగల ఎల్ ఓ సి పత్రాలను చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం బిఆర్ఎస్ నేతలు ఎల్ఓసి అందజేశారు. జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్ కు చెందిన వై. ఆదిలక్ష్మి (54)ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని అనుచరుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు వీర వీరరాజు, ఆర్. బిక్షపతి, వై. ఆదిలక్ష్మిలకు ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నామని ఇంటి తలుపు తట్టిన ప్రతీ ఒక్కరిని నేనున్నానంటూ అభయాన్నిస్తూ ఆదుకునే నాయకుడు వివేకానంద్ అని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెపి. వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ గుప్తా, బస్వరాజు, రాచకొండ మురళి, రత్నం, శ్రీశైలం యాదవ్ విశ్వనాథ్ గుప్తా, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం నేపథ్యంలో తక్షణమే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలి







**కుత్బుల్లాపూర్, మే 31, (తెలంగాణ దిశ)** :వర్షాకాలం నేపథ్యంలో తక్షణమే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ (బిజెపి) కాలనీ వాసులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తిచేయాలని కార్పొరేషన్ అధికారులను కోరారు. నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ ఆర్ కెలే అవుట్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం చేపట్టిన తవ్వకాల వల్ల వర్షాకాలం నేపథ్యంలో ముంపుకు గురయ్యేఅవకాశం ఉందని వారు వివరించారు.
దీని వల్ల స్థానికులు ఇళ్ల లోంచి బయటకు వచ్చే పరిస్థితి కూడా ఉండదని, కావున స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నాణ్యతతో పనులు చేయవలసిందిగా సదరు కాంట్రాక్టర్ కు సూచించారు. ఇందుకు కమీషనర్ మహమ్మద్ సాబేర్ అలీ సానుకూలంగా స్పందిస్తూ, సదరు కాంట్రాక్టర్ కు ఈ మేరకు సూచిస్తానని తెలిపారు..

# పొగాకు వినియోగం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఉమాగౌరీ









**మేడ్చల్ కలెక్టరేట్, మే 31, (తెలంగాణ దిశ)** :ప్రాణాంతకంగా మారే అలవాటులలో పొగాకు వినియోగం ఒకటని ఇది ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సి. ఉమాగౌరీ అన్నారు. శనివారం కూకట్ పల్లి యుపిహెచ్ సిలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. మల్లేశ్వరి అధ్యక్షత వహించగా, యుపిహెచ్ సి కూకట్ పల్లి వైద్యాధికారి డాక్టర్ మమత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు తొలుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం యుపిహెచ్ సి ప్రాంగణంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు వినియోగం వలన కేవలం దానిని వాడే వారికే కాకుండా, వారి చుట్టూ ఉన్నవారికీ ప్రమాదం ఏర్పడుతుందన్నారు. యువత పొగాకు అలవాట్లకు బానిస కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం మన అందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. మల్లేశ్వరి మాట్లాడుతూ శుభ్రంగా శ్వాస తీసుకోండి, పచ్చగా కాలకాలం జీవించండి %-% ఈ రోజు నుంచే పొగాకు మానేయండి" అనే నినాదాన్ని ప్రజలతో పంచుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పొగాకు రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోయుపిహెచ్ సి కూకట్ పల్లి వైద్యాధికారిణి డాక్టర్ మమత తదితరులు పాల్గొన్నారు.

# పూజిత ఎన్ క్లేవ్ ను కాపాడినందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన అపార్ట్ మెంట్ వాసులు



**కుత్బుల్లాపూర్, మే 31, (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పూజిత ఎన్ క్లేవ్ అపార్ట్ మెంట్ వాసులు శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ని కలిసి తమ అపార్ట్ మెంట్ ను అధికారులు కూల్చకుండా కాపాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం రెవెన్యూ, మున్సిపల్ అధికారుల అనుమతితో నిర్మించిన రెండు అపార్ట్ మెంట్లకు ఇటీవల బాచుపల్లి మండల రెవెన్యూ తహసిల్దార్ ఎఫ్ టి ఎల్ లో ఉన్నాయని, నోటీసులు ఇచ్చి ఖాళీ చేయాలంటూ ఆదేశించారని వారు గుర్తు చేశారు. దీంతో అపార్ట్ మెంట్ వాసులు ఎంపీని కలిసి తమకు సహాయం చేయాలంటూ అభ్యర్థించారు. ఈ విషయమై ఎంపీ ఈటెల అధికారులపై తీవ్రంగా స్పందించారు. అనుమతులు ఇచ్చేది మీరే, తిరిగి ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇచ్చేది మీరే అంటూ మండల, మున్సిపల్ అధికారులను గట్టిగా మందలించడంతో వారు యధా తధ స్థితిని కొనసాగించారు. అనంతరం ఎంపీ జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. నోటీసుల విషయం తన దృష్టిలో లేదని తేల్చి చెప్పారు. దీంతో మండల రెవెన్యూ అధికారులపై ఎంపీ గట్టిగా మందలించడంతో వారు వెనక్కు తగ్గారు. శనివారం అపార్ట్ మెంట్ కాలనీవాసులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవితో కలసి వెళ్ళి ఎంపీ ఈటలని కలిసి ధన్యవాదాలు తెలిపారు. అధికారుల నోటీసుల కారణంగా తాము చాలా ఇబ్బందులకు గురి అయ్యామని వారు ఎంపీకి తెలిపారు.
తమ అపార్ట్ మెంట్లు నుకాపాడినందుకు వారు ఎంపీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీని కాలనీవాసులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ రాజు, పూజిత ఎన్ క్లేవ్ అధ్యక్షుడు శరత్, బిజెపి నాయకులు నారాయణ మూర్తి, గోపతి సురేష్, ఉదయ్ కిరణ్, భూపాల్ రెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి

## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 31, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ తన నివాసం వద్ద బి. విజయ లక్ష్మికి రూ.60 వేలు, ఎర్రబెల్లి సుష్మ కు రూ.60 వేలు సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ పేదలకు కొండంత అండగా మారిందన్నారు.
రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరవతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుండి జిల్లాలో రెవెన్యూ సదస్సులు

## - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాట్రు



మేడ్చల్ కలెక్టరేట్, మే 31, (తెలంగాణ దిశ) :భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా జూన్ 3 నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మేడ్చల్, శామీర్ పేట్, ఘట్కేసర్, మూడుచింతలపల్లి, గండి మైసమ్మ దుండిగల్ మండలాలలోని గ్రామాల వారిగా ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆయా గ్రామ ప్రజలు ఏవైన భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదుస్సులలో రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించాలని, ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి, సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# రేపు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## - హాజరుకానున్న ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**మేడ్చల్ కలెక్టరేట్, మే 31, తెలంగాణ దిశ)** :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు జూన్ 2న మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగే వేడుకలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం జరిగే సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు సైతం ప్రధానం చేస్తారు. వేడుకలకు జిల్లాలోని అన్ని నియోజక వర్గాలకు చెందిన ప్రజలు, రాజకీయ నాయకులు, సీనియర్ సిటిజన్స్ అందరు పెద్ద ఎత్తున హాజరు కావాలని జిల్లా అధికారులు పిలుపు నిచ్చారు.


# సంపాదకీయం

## దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి

కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడిలను బలోపేతం చేయడంతో పాటు నిజాయితీగా పనిచేసే సంస్థలుగా తీర్చిదిద్దాల్సి ఉంది. మెరికలైన అధికారులను వీటికి కేటాయించాలి. ఎలాంటి కేసునైనా ఛేదించి ఫలితం చూపేలా తయారు చేయాలి. దేశంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించాల్సి అవసరం ఉంది. కానీ ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఇడి, సిబిఐలు అంటే భయం లేకుండా పోయాయి. వీటి సమర్థతపై ఉన్న అనుమానాలే దీనికి కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాల్సి ఉంది. కేవలం రాజకీయ కక్ష తీర్చుకునేందుకు వీటిని ఉపయోగి స్తున్నారన్న ఆరోపణల నుంచి బయటపడాలి. ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిగ్గు తేల్చిన దాఖలాలు లేవు. మద్యం కేసు కావచ్చు..ఇతర అవినీతి కేసులు కావచ్చు..ఏవీ ముందకు సాగడం లేదు. అంతెందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆరేళ్లయినా నిగ్గు తేల్చలేదు. అందుకే దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఇకపోతే ఢిల్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విమర్శలకు పదను పెడుతున్నారు. బిజెపికి కేజ్రీవాల్ సవాళ్లు విసురుతున్నారు. ఇదే క్రమంలో ఢిల్లీ సిఎం అతిషిపైనా కేసులు తప్పకపోవచ్చన్న ప్రకటన చేశారు. బిజెపి కేసులతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. నిజానికి బిజెపి ముందు ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు తప్ప మరో ఎన్నిక లేదని చెప్పాలి. ఢిల్లీలో మరోమారు అధికారం కోసం కేజ్రీవాల్ చెమటోడుస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే అంత సులభంగా విజయం దక్కక పోవచ్చు. ఆప్‌కు చెందిన అనేకులు పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్, కెసిఆర్ విషయంలో మాత్రం బిజెపి ఎందుకనో వెనకడుగు వేసింది. ఈ ఇద్దరిపైనా అవినీతి ఆరోపణలు చేసినా, పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటికీ బిఆర్ఎస్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో పాటు, తెలంగాణలో ఓ ప్రాంతీయ పార్టీ అవసరం ఉందని బిజెపి గుర్తించివుంటుంది. అందుకే బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడినా పెద్దగా పట్టించుకోవడం లేదు. కవిత విసయంలో కూడా కేసు పెద్దగా బలంగా లేదన్న వాదనలు ఉన్నాయి. ఈ కేసులో కేజ్రీవాల్, కవితలు ఇద్దరూ బెయిల్‌పై బయలకు వచ్చారు. అందుకే గత కెస్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయడంలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలో విపక్షాలపై అదేపనిగా కేసులు పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోందని ఇండియా కూటమి బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేసుల్లో ఇరికించినా ఆయన మళ్లీ అధికారం చేపట్టగలిగారు. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడిని ఉపయోగించి కేసులు పెడుతున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించే వారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దర్యాప్తు సంస్థలకు స్వయం ప్రతిపత్తి మాత్రమే దీనికి పరిష్కారం. ఇలా చేయడం వల్ల నిజంగానే తప్పులు చేసిన వారి భరతం పట్టవచ్చు.


## రాఫేల్ విషయంలో రాహుల్ గాంధీ

# డిమాండ్‌లో తప్పేముంది



యుద్ధ విమానాల కొనుగోలు సమయంలో అతి ప్రతిష్టాత్మకంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, పార్లమెంట్‌లో ప్రతిపక్షాల అభ్యంతరాలు, సూచనలు కాదని దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను కాదని ఫ్రాన్స్‌లోని యుద్ధాల తయారీ దస్సాల్ట్ కంపెనీతో అధిక ధరలకు ఒప్పందం చేసుకోవటం దేశ స్వావలంభనకు ప్రతీకగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలలో ఒకట్కైన హెచ్ఎల్‌ను కాదని రాఫేల్ ఒప్పందం మోడీ ప్రభుత్వం చేసుకున్నారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వివిఎస్. బోస్ అన్నారు. పార్లమెంట్‌లోని పతిపక్షం సుప్రీం కోర్టులో ఈ ఒప్పందంపై కేసు వేస్తే దేశ భద్రతకు సంబంధించిన విషయంగా చెప్పి కేసు లేకుండా చేశారు. అందుకే రాహుల్ గాంధీ దేశ భద్రత కొరకు పాకిస్తాన్ యుద్ధంలో రాఫేల్ యుద్ధ విమానాల పనితీరు సమర్థత ఏమిటో తెలుసుకోవాలని కోరటంలో తప్పేముందని బోస్ ప్రశ్నించారు. రాఫేల్ యుద్ధ విమానాలు ఎన్ని పాకిస్తాన్ యుద్ధ విమానాలను కూల్చాయి, ఎన్ని రాఫేల్ యుద్ధ విమానాలు కూల్చివేయబడ్డాయో తెలియజేయాలని అడగటంలో తప్పేముందో మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. అలా అడగటం మూలంగా సైనికుల మానోభావాన్ని దెబ్బతీస్తుందని మోడీ వంద మగదలు ప్రచారం చేయటంలో అర్థం లేదని, అన్నారు. యుద్దంలో సమర్థవంతంగా పనిచేయని యుద్ధ విమానాలు సైనికులకు అందజేస్తే వారి మనోభావాలు దెబ్బతినవా అని బోస్ ప్రశ్నించారు. రాఫేల్ యుద్ధ విమానాలు బాగా పనిచేస్తే భారతదేశంలోని ప్రభుత్వరంగ సంస్థలు నిర్మించిన బ్రహ్మోస్‌ను అందరు ఎందుకు పొగుడుతున్నారో అర్థం చేసుకోవాలని హితవుపలికారు. ప్రభుత్వరంగంలోని బ్రహ్మోస్‌ను కాదని రాఫేల్ యుద్ధ విమానాలు కొనటం సమర్థనీయమా అని అన్నారు. యుద్ధ విమానాలు తయారీలో ఏలాంటి అనుభవంలేని, అసలు అలాంటి కంపెనీ లేని అనీల్ అంబానీ పేపర్ కంపెనీకి రాఫేల్ ఒప్పందం ఇప్పించటం దేశ ద్రోహం కాక మరేమిటని ప్రశ్నించారు. రాఫేల్ యుద్ధ విమానాలపై ప్రశ్నించిన రాహుల్ గాంధీని పాకిస్తాన్ పొమ్మంటే, రాఫేల్ ఒప్పందం చేసుకున్నవారు, ఒప్పందానికి సహకరించిన వారు ఫ్రాన్స్‌కు పోతారా అని అన్నారు. ఆనాడు రాహుల్‌గాంధీ హెచ్ఎల్‌కు అండగా నిలబడి ఉద్యమాలు చేశాడు. అందుకు అతనికి ఇప్పుడు ప్రశ్నించే హక్కు ఉందని, ప్రశ్నినందుకు నింధించి, అవమానం చేసే హక్కు ఎవరికీ లేదని ఆయన అన్నారు. "మేక్ ఇన్ ఇండియా"కు, "స్వావలంభనకు" తేడా తెలియని మోడీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని మండిపడ్డారు. స్వావలంభన అంటే దేశం అన్ని విధాల తన కాళ్ళ మీద తాను నిలబడి ఎదగటమని, మేక్ ఇన్ ఇండియా అంటే ఆదానీ, అంబానీ లాంటి పెట్టుబడిదారులు ఎదగటం అని ఆయన అన్నారు. ప్రజలను మభ్యపెట్టటం మోడీ మానుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వరంగంలో నిర్మించిన బ్రహ్మోస్ గురించి ప్రజలకు చెపుతున్న మోడీ రాఫేల్ గురించి కూడా చెప్పాలని కోరారు. రాఫేల్ పాకిస్తాన్ యుద్ధంలో సమర్థవంతంగా పనిచేస్తే దాని ఒప్పందాన్ని కొనసాగించాలని లేదంటే ఆ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒప్పందాన్ని రద్దు చేయటం లేక కొనసాగించటంలో గల కారణాలను ప్రజలకు తప్పనిసరిగా తెలియజేయాలని, ఇది ప్రజల హక్కు అని ఆయన అన్నారు.

# నైపుణ్యముంటే.. ఉపాధి వెంటే!




**ఖమ్మం,తెలంగాణ దిశ:** యువతలో నైపుణ్యం పెంచి మెరుగైన అవకాశాలు కల్పించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్కిల్స్ యూనివర్సిటీలో వచ్చే నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధిం చిన ఆన్‌లైన్ ప్రవేశాలకు ఈనెల 29న తుది గడువుగా నిర్ణయించింది. అధికారిక వెబ్‌సైట్ www.yisu.in లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ కోర్సులకు అర్హులైన అనేక మంది నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నారు. రేపటితో గడువు ముగియనున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని అధికారులు సూచిస్తున్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సి టీలో కోర్సు పూర్తి చేసిన ప్రతి విద్యార్థికీ కచ్చితంగా ఉపాధి కల్పించ టమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక తయారు చేసింది. ఈ యూనివర్సిటీలో నైపుణ్యం పెంచుకుంటే సత్వరం కొలువు లభించే అవకాశం ఉంటుంది. మొత్తం 17 రంగాల్లో ప్రతి సంవత్సరం 20 వేల మందికి ఉపాధి కల్పించటం లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థలో తొలి బ్యాచ్‌కు 2 వేల మందిని ఎంపిక చేయనున్నారు. ఈ ఏడాది మూడు రంగాల్లో నాలుగు కోర్సులను ప్రారంభిస్తున్నారు. ఔషధ, ఆరో గ్య సంరక్షణ, సరకు నిల్వ రంగాల్లో నాలుగు స్వల్పకాలిక కోర్సు లకు అనుమతి లభించింది. ఈ కోర్సులకు సంబంధించి విస్తృత ప్రచారం లేకపోవడంతో చాలామంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. స్కూల్ ఆఫ్ హెల్త్‌కేర్: ఈ కోర్సులో నర్సింగ్ ఎక్సలెన్స్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం చేసేందుకు జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్, ఎమ్మెల్సీ నర్సింగ్, పోస్ట్‌బేసిక్ నర్సింగ్ చదివిన వారు అర్హులు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు ఉండాలి. కోర్సు కాల వ్యవధి 3 నెలలు. స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్: ఇందులో అసోసియేట్ ప్రోగ్రాంను బీఎస్సీలో రసాయనశాస్త్రం ఒక సబ్జెక్టు కలిగి ఉన్న వారు ఎంచుకోవచ్చు. కోర్సు కాల వ్యవధి ఆరు నె లలు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు నెలకు రూ.17,500 ఉపకార వేతనం ఇస్తారు. స్కూల్ ఆఫ్ లాజిస్టిక్, ఈ-కామర్స్‌లో వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్ సర్టిఫికెట్ ప్రోగ్రాం: కోర్సు కాల వ్యవధి మూడున్నర నెలలు. ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. 18 నుంచి 26 సంవత్సరాల లోపు వారు అర్హులు. కోర్సు ఫీజు రూ.12 వేలు.

# 'సీతారామ'లో మరో ముందడుగు



**ఖమ్మం,తెలంగాణ దిశ:** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకంలో మరో ముందడుగు పడింది. పాలేరు లింక్ కెనాల్ నిర్మాణంలో భాగంగా 10.5 కి.మీ. ప్రధాన కాల్వ నిర్మాణానికి నీటిపారుదలశాఖ టెండర్లు పిలిచింది. ఖమ్మం జిల్లా పరిధిలో చేపట్టనున్న ఈ కాల్వ నిర్మాణానికి రూ.191కోట్లు కేటాయించింది. 6వేల క్యూసెక్కుల నీరు ప్రవహించే సామర్థ్యంతో ప్రధాన కాల్వ 113.5 కి.మీ. నుంచి 10.5 కి.మీ. పొడవుతో దీన్ని నిర్మించనున్నారు. ఖమ్మం జిల్లా పాలేరు జలాశయంలోకి గోదావరి నీటిని మళ్లించేందుకు చేపట్టిన కాల్వను పాలేరు లింక్ కెనాల్‌గా పరిగణిస్తున్నారు. దీన్ని 13, 14, 15, 16 ప్యాకేజీలుగా విభజించారు. ఖమ్మం జిల్లా నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. ఇందులో 14, 15, 16 ప్యాకేజీలకు గతంలోనే టెండర్ ప్రక్రియ పూర్తయ్యింది. 13వ ప్యాకేజీలో అలైన్‌మెంట్ మార్చాల్సి రావటంతో టెండర్ ప్రక్రియ నిలిచిపోయింది. మొదట 104.4 కి.మీ. వద్ద నుంచి పాలేరు లింకు కెనాల్ ప్రారంభించాలనుకున్నారు. కానీ మధ్యలో సొరంగాలు తవ్వాల్సి రావటం, ఇది చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని తెలియటంతో టెండర్లు పిలవలేదు. అలా కాకుండా 104.4 కి.మీ నుంచి 113.5 కి.మీ వరకు ప్రధాన కాల్వ తవ్వి అక్కడి నుంచి పాలేరు లింకు కెనాల్ ప్రారంభించాలని నిర్ణయించారు. ఆమేరకు తాజాగా రూ.191కోట్లతో టెండర్లు పిలవటంతో ఎట్టకేలకు 13వ ప్యాకేజీ పనులకు మోక్షం లభించినట్లైంది. సీతారామ ప్రధాన కాల్వ పనులను 16 ప్యాకేజీలుగా విభజించారు. ఇందులో 1-8 వరకు ప్యాకేజీల్లో 104.4కి.మీ ప్రధాన కాల్వ నిర్మాణం పూర్తయింది. సత్తుపల్లి ట్రంక్ కెనాల్ పరిధిలోకి వచ్చే 9-12 ప్యాకేజీల్లో ప్రధాన కాల్వ 66.62కి.మీ పూర్తవగా.. మిగతా పనులు కొనసాగుతున్నాయి. పాలేరు లింక్ కెనాల్ పరిధిలో 13-16 ప్యాకేజీలుండగా.. 15, 16 ప్యాకేజీల్లో పనులు జరుగుతున్నాయి. తాజాగా 13వ ప్యాకేజీ పనులకు టెండర్లు పిలిచారు. 14వ ప్యాకేజీ నిర్మాణానికి భూమిని సేకరించినా రైతులకు పరిహారం డబ్బులు మంజూరు కాకపోవడంతో పనులు ప్రారంభించలేదు.

# మిల్లుకు మేలు.. వృక్షాలకు కీడు



**నకిరేకల్,తెలంగాణ దిశ:**రహదారుల వెంట పచ్చదనం కోసం జిల్లా కలెక్టర్ నారాయ ణరెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నీడనిచ్చే పెద్ద చెట్లను పెంచేందుకు హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ)ను సంప్రదించి లక్షకుపైగా పెద్ద మొక్కలను ఇటీవల జిల్లాకు తెప్పించి రహదారుల వెంట నాటించారు. పచ్చదనాన్ని కాపాడేందుకు కలెక్టర్ ఇలా.. ప్రత్యేక చర్యలు తీసుకుంటుంటే మరో వైపు 30 ఏళ్ల నుంచి రహదారి వెంట పెంచుతున్న చెట్లకు విద్యుత్ శాఖ వారి చర్యల వల్ల ముప్పు వాటిల్లుతోంది. నకిరేకల్ శివారులోని విద్యుత్ ఉప కేంద్రం సమీపం నుంచి నోముల గ్రామ శివారులో నిర్మిస్తున్న ఒక మిల్లు కోసం రహదారి వెంట కొత్త విద్యుత్ లైను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ పంచాయతీలు, అటవీ, ఉపాధిహామీ శాఖల వారు తమ విద్యుత్ లైన్ల కింద మొక్కలు నాటుతుండటం వల్ల అవి పెరిగి తమ లైన్లకు తాకుతున్నాయని ప్రతిసారి చెప్పే సంబంధిత అధికారులు ఇక్కడ మాత్రం 30 ఏళ్ల నుంచి పెంచుతున్న చెట్లను తొలగిస్తూ లైను నిర్మిస్తున్నారు. తీగలు లాగేందుకు, స్తంభాలు నాటేందుకు పెద్ద చెట్లను నరికివేసే పని మొదలు పెట్టడంతో సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. నకిరేకల్- మూసీ రహదారిపై నకిరేకల్ శివారు నుంచి నోముల శివారు వరకు రెండు కిలోమీటర్లకుపైగా పొడవునా రహదారి వెంట చెట్ల మధ్య నుంచి విద్యుత్ లైను నిర్మిస్తున్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రేపు ప్రజావాణి కార్యక్రమం రద్దు




**మేడ్చల్ కలెక్టరేట్, మే 31, (తెలంగాణ దిశ)**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు తెలిపారు. ఈ సంద ర్భంగా కలెక్టరేట్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని జూన్ 2 సోమవారం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలందరు గమనించాలని కలెక్టర్ కోరారు.

## నిరుపయోగంగా వీధి వ్యాపారుల షెడ్లు!

**భూపాలపల్లి,తెలంగాణ దిశ:** ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా.. ప్రజలకు ఒకే చోట వివిధ రకాల వస్తువులు దొరికేందుకు వీలుగా మున్సిపాలిటీ పరిధిలో వ్యాపార జోన్లు ఏర్పాటు చేయాలి. వీటి ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించడంపై పుర అధికారులు దృష్టి సారించడం లేదు. భూపాలపల్లి జిల్లాలోని ఏకైక మున్సిపాలిటీ పరిధిలో జోన్ల విధానం లేక పలుచోట్ల వీధి వ్యాపారులు రోడ్ల వెంట వ్యాపారాలు సాగిస్తున్నారు. దుమ్ము ధూళి మధ్య ప్రజలు పండ్లు, ఇతర వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లోని రహదారులపై కొనసాగుతున్న విక్రయాలతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సుభాష్‌కాలనీ రోడ్డు మార్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన రెండేళ్ల క్రితం పట్టణ ప్రగతి నిధులు రూ.14 లక్షలతో 28 రేకుల షెడ్లు నిర్మించారు. వీటిని వినియోగంలోకి తీసుకరావడంలో పాలకులు దృష్టిపెట్టడం లేదు. పట్టణంలోని అంబేడ్కర్ కూడలి, జయశంకర్ విగ్రహం ఏరియా, సుభాష్‌కాలనీ రోడ్డు మార్గంలోని టీబీజీకేఎస్ కార్యాలయం ముందు భాగంలో, గణేష్‌చౌక్ ప్రాంతంలో పండ్లు, కూరగాయల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ స్థలాల్లో దుకాణాల సముదాయం కోసంషెడ్లు నిర్మించి, వాటిని చిరు వ్యాపారులకు అప్పగించి, వారి నుంచి నామమాత్రపు అద్దె వసూలు చేస్తే, మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుంది. కానీ, ఇక్కడ ఇలాంటి విధానాలు అమలు చేయకపోవడంతో ఎవరికి వారే సొంతంగా తొమ్మిదేళ్ల క్రితం డబ్బాలు, రేకుల షెడ్లు నిర్మించుకున్నారు. వ్యాపారాలు యథావిధిగా రోడ్లపై కొనసాగించడంతో ఇటు వాహనాల రాకపోకలు, అటు వ్యాపారాల నిర్వహణతో రోజూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది

## మరోసారి పులి దాడి



**కుంటాల,తెలంగాణ దిశ:**కుంటాల మండలంలోని అంబుగాంకు చెందిన పశువుల కాపరులు మారుతితోపాటు మరో ఇద్దరు అడవిలో పశువుల మందను పెడుతున్నారు. పెద్దపులి మందలోని ఆవు మెడ, కాలుపై దాడి చేసి గాయపర్చింది. అదే సమయంలో రాథోడ్ వినోద్‌కు చెందిన ఆవు అడవిలో తప్పిపోయింది. మరోసారి కూడా అదే పశువుల కాపరి మారుతికి అడవిలో పులి కనిపించినట్టు తెలిపాడు. ఎఫ్ఎస్‌వోలు పూర్ణిమ, కీర్తి, లక్ష్మణ్, ఎఫ్‌బీవో లు హరిలత, కృష్ణ, మహేశ్, రాజేశ్ బృందాలుగా ఏర్పడి పులి గమనాన్ని ట్రాక్ చేస్తున్నారు. కాగా.. మంగళవారం నిర్మల్ డీఎఫ్‌వో నాగిని భాను మండలంలోని అటవీ ప్రాంత పరిసరాల్లో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు అడవిలోకి వెళ్లకుండా ఉండాలని, చేలలో అమర్చిన విద్యుత్ కంచెలను తొలగించాలని కోరా రు. పులికి హానీ తలపెట్టవద్దని ప్రజలకు నష్టం కలిగితే తగిన పరిహారం చెల్లిస్తామని అన్నారు. ఆమెతో రేంజ్ ఆఫీసర్లు వేణుగోపాల్, జీవీ రామకృష్ణ, నజీర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## అర్జీల పరిష్కారానికి చర్యలు

**ఆసిఫాబాద్,తెలంగాణ దిశ:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిషరించేలా చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధో త్రే అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆర్వోఎఫ్ ఆర్ పట్టా మార్పిడి, భూ సమస్యలు, దివ్యాంగ, వృద్ధాప్య, వితంతు పింఛన్ మంజూరు చేయాలని, రుణమాఫీ చేయాలని, తదితర సమస్య లపై అర్జీలను ప్రజలు అందించారు. అన్ని శాఖల అధికారుల సమన్వ యంతో అర్జీలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటా సమగ్ర సర్వేను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కా రానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతీలాల్, వివిధ శాఖలకలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

## అభివృద్ధిలో వెనకడుగు వేసేదేలేదు

**మంచిర్యాల,తెలంగాణ దిశ:**మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధిలో వెనకడుగు వేసేదేలేదని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు (పీఎస్ఆర్) అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా అధ్యక్షురాలు సురేఖతో కలిసి మాట్లాడారు. రూ.300 కోట్లతో 650 పడకల సూపర్ స్పెషాలటీ ఆసుపత్రి నిర్మాణ పనులను ఈ నెలాఖరులోగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆసు పత్రి నిర్మాణం ప్రారంభమైన రోజు నుంచి రెండేండ్లలో సేవలను అందు బాటులోకి తీసుకొస్తానని వెల్లడించారు. లేకుంటే దేనికైన సిద్ధం అని పేర్కొన్నారు.

# లెక్కలో తేడా వస్తే.. అనర్హత వేటే

అనంతపురం :సాధారణ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల వ్యయాలకు సంబంధించిన తుది అకౌంట్స్‌ను సమర్పించాలని పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే అన్నారు. కలెక్టరేట్‌లో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో అకౌంట్స్ రీకన్సలేషన్ మీటింగ్‌ను కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలసి నిర్వహించారు. రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు ఐఆర్‌ఎస్ అధికారి నితిన్ అగర్వాల్, అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే, జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్‌లు హాజరయ్యారు. విలాస్ వి.షిండే మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి నివేదికలను, రిజిస్టర్లను, అకౌంట్స్ పుస్తకాలను డీఈఎంసీకి జూలై 3లోగా అందజేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలను అనుసరించాలన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్, రాందాస్ టి.కాలే మాట్లాడుతూ.. పోటీ చేసిన అభ్యర్థుల ఏవైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాల న్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ..



ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన 30 రోజుల్లోపు అభ్యర్థుల వ్యయాల వివరాలు పూర్తికావాల్సి ఉందన్నారు. రెండు, మూడు రోజుల్లో అభ్యర్థులు వివరాలను డీఈఎంసీకి అందజేయాలన్నారు. జిల్లా నుంచి ఎన్నికల కమిషన్‌కు జులై 11లోపు పంపాల్సి ఉందన్నారు. పరిమితికి మించి ఖర్చు చేసినా, లెక్కలను సరైన సమయంలో చూపకపోయినా అభ్యర్థులపై అనర్హత వేటు పడుతుందన్నారు. పోటీ చేసిన అభ్యర్థులు నామి నేషన్ తేదీ నుంచి ఎన్నికల ఫలితాల తేదీ వరకు ఖర్చు చేసిన వివరా లను, షెడ్యూల్ 1 నుంచి 11 వరకు అన్ని వివరాలు, బిల్లులు, ఓచర్లు, అఫిడవిట్స్, బ్యాంకు పుస్తకాలు, ఏబీసీ రిజిస్టర్లు సరి చూసుకోవాలన్నారు. వీటన్నింటినీ అభ్యర్థి సంతకంతో జులై 3లోగా అందజేయాలన్నారు.

# పాఠశాలలు ప్రారంభం.. పనులు అర్ధాంతరం

అనంతపురం:గత వైకాపా ప్రభుత్వం నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ బడులను కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా తయారు చేస్తామని ప్రగల్భాలు పలికింది. ఐదేళ్ల పాలనలో ఒక్క పాఠశాలలో కూడా పనులు పూర్తి చేయలేదు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభించి 16 రోజులు పూర్తయినా.. నేటికీ బడుల్లో నాడు–నేడు పనులు పూర్తి కాలేదు. అనంతపురం జిల్లాలో నాడు–నేడు పథకం కింద 1,078 పాఠశాలలు ఎంపిక చేసింది. సౌకర్యాల కల్పనకు రూ.386 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపించారు. గత ప్రభుత్వం మంజూరు చేసినా రూ.149 కోట్లు మాత్రమే విడుదల చేసింది. ఆ నిధులు కూడా సకాలంలో విడుదల చేయలేదు. దీంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. నాడు–నేడు రెండో విడత పథకం 2022లో ప్రారంభించారు. 2024 జులై నాటికి కూడా పూర్తి చేయలేదు. ఇటీవల తెలుగుదేశం నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడింది. 'నాడు–నేడు'ను 'స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్'గా పేరు మార్చింది.



ఈపథకంద్వారా పాఠశాలలను ప్రగతి పథంలోనడిపిస్తార ని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల లకు కిటికీలు,తలుపులురాలేదని ప్రధానోపాధ్యాయులుచెబుతున్నారు. పనులు పూర్తయ్యాయని, కిటికీలు, తలుపులు రాలేదని వారు యాప్ ద్వారా సమాచారం ఇస్తే వెంటనే తెప్పించడానికి చర్యలు తీసుకుంటాం.

# ఎండీయూలతోనే సరకుల పంపిణీ



అనంతపురం : ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలే చౌకధరల దుకాణాలకు డీలర్లుగా కొనసాగడం ఆనవాయితీ. తాజాగా తెదేపా అధికారంలోకి వచ్చింది. ఇప్పటికే వైకాపా డీలర్లను తొలగించి, అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఇవ్వాలని కోరుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం సరకులు పంపిణీకి ఎండీయూ వాహనాలను తీసుకొచ్చింది. వాటి ద్వారా కార్డుదారులకు సరకులు పంపిణీ కొనసాగుతోంది. పాత డీలర్లను పూర్తిగా తొలగించి, ఎండీయూ ఆపరేటర్లకు ప్రత్యామ్నాయం చూపించాలనే ఆలోచనలో తెదేపా ప్రభుత్వం ఉంది. ఈ ప్రక్రియంతా పూర్తి కావాలంటే మరో నెల సమయం పడుతుంది. అయితే ఈ నెల సరకులను ఎండీయూ వాహనాల ద్వారానే కార్డుదారులకు పంపిణీ చేయాలని పౌరసరఫరాల శాఖ రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి జిల్లాకు ఆదేశాలు అందాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 767 వాహనాలు ఉన్నాయి. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15 వరకు సరకులు వాహనాల ద్వారా పంచుతున్నారు. వారికి నెలానెలా ఒక్కో వాహనానికి రూ.21 వేలు ప్రభుత్వమే చెల్లించేది. అందులో ఒక్కో వాహనానికి నెలకు రూ.3 వేలు చొప్పున బ్యాంకులకు కంతులను (ఈఎంఐ) ప్రభుత్వమే చెల్లించి, మిగిలిన రూ.18 వేలను ఎండీయూ ఆపరేటర్లకు వేతనం రూపంలో చెల్లిస్తూ వచ్చింది. వాహనాలకు రెండేళ్ల గడువు ఉంది. వాటిని వ్యవసాయశాఖలో రైతు సేవా కేంద్రాలకు గానీ, వైద్యశాఖలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఉపయోగించే యోచన ఉంది. దీనిపై నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు వెలువరించాల్సి ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3,012 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. మొత్తం 12,08,293 కార్డులు ఉన్నాయి. వీరికి నెలానెలా 30 వేల మెట్రిక్ టన్నుల సరకులు పంపిణీ చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఎండీయూ వాహనాలు వచ్చినా అంతా డీలర్ల కనుసన్నల్లో పంపిణీ కొనసాగింది. తూకాల్లో డీలర్లు దోచేశారు. తాజాగా ప్రభుత్వం మారింది. తెదేపా నాయకులు, కార్యకర్తలు మాకే పంపిణీ బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారు. చాలాచోట్ల మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ బాధ్యతలు అప్పగించారు. మరికొన్ని చోట్ల వైకాపా నాయకులు పాత డీలర్లకే సరకులు సరఫరా చేశారు. కొన్నిచోట్ల మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎండీయూ వాహనాలతో సరకులు పంపిణీ చేయనున్నారు.

# 4 వేల అరటి చెట్లు అగ్నికి ఆహుతి



తాడిమర్రి:మండల పరిధిలోని తురకవారిపల్లి సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అరటితోటకు నిప్పుపెట్టడంతో 4,000 చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. బాధిత రైతు శ్రీనివాసులు నాయుడు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలో మూడు ఎకరాల డెబ్బై సెంట్లలో గత ఏడాది 4,000 అరటి మొక్కలు నాటారు. మొదటి కోత పూర్తయి రెండో కోత కోసేందుకు సిద్ధమయ్యారు. ఆదివారం కోత కోసేందుకు వ్యాపారులు వస్తున్న సమయంలోనే ఈ దుర్ఘటన జరిగింది. రెండో కోతలో 40 నుంచి 45 టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామని, గెలలు కూడా భారీ పరిమాణంలో ఉన్నాయని రైతు తెలిపారు. గెలలు పూర్తిగా కాలిపోయి నల్లగా మారిపోయాయని, రూ.8 లక్షల విలువచేసే కాయలు, రూ.లక్ష విలువ చేసే బిందుసేద్య పరికరాలు, రూ.లక్ష విలువైన పోటు కర్రలు కాలి బూడిదయ్యాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న స్థానిక ఉద్యాన అధికారి రామాంజనేయులు ఘటనా స్థలాన్ని పరిశీలించి నష్టం అంచనా వేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపారు. బాధిత రైతు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కొత్తచెరువు మండలం మైలసముద్రం గ్రామంలో ఇద్దరు రైతులకు చెందిన 155 చీనీ చెట్లను శుక్రవారం రాత్రి నరికివేశారు.

గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ప్రతాపరెడ్డి, కొండారెడ్డి పొలాల్లో 155 చీనీ చెట్లను నరికివేసి, మరో నాయకుడు డాక్టర్ నరసింహారెడ్డి పొలంలో మూడు స్టార్టర్లు ఎత్తుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న సీఐ రాజారమేష్ పొలాల్లో

చీనీ చెట్ల నరికివేతను శనివారం పరిశీలించారు. 45 చెట్లు కాపు దశలో ఉన్నాయని, 110 చెట్లు రెండేళ్ల వయస్సున్నవని సీఐ తెలిపారు. పచ్చని చెట్లను నరికే సంస్కృతి మంచిది కాదన్నారు. కారకులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సీఐ వివరించారు.

# ఎగవేత పద్దుగా సంతల ఆదాయం

కొత్తచెరువు:కొత్తచెరువు మేజరు పంచాయతీకి జమ కావాల్సిన వేలం ఆదాయం కొండలా పేరుకుపోయి ఎగవేత పద్దుగా మారుతుందనడానికి నిదర్శనగా నిలుస్తోంది. మెరుగైన రవాణా సౌకర్యాలు కలిగిన నాలుగురోడ్ల కూడలి కావడంతో వారపు, దిన సంతలు, బస్టాండు మార్కెట్లలో సుంకం వసూలుకు ఏటా పోటీ తీవ్రంగా ఉంటుంది. పంచాయతీ పరిధిలోని సంతలకు బహిరంగ వేలం నిర్వహించడం సాధారణం. సర్పంచి, అధికారుల సమక్షంలో జరిగిన వేలాలు డిపాజిట్లు, హెచ్చుపాట రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. అయితే వేలంలో పాల్గొనడానికి గుత్తేదారులు చెల్లిస్తున్న డిపాజిట్లు మాత్రమే ఖాతాకు చేరుతున్నాయి. వేలం తరువాత రెండు రోజుల్లో మిగిలిన మొత్తాలు చెల్లించాలని, లేదంటే మళ్లీ వేలం నిర్వహిస్తామని నోటీసుల్లో పేర్కొంటున్నా పాలకుల స్వార్థం కారణంగా అమలుకు నోచుకోవడం లేదు. ఇది గుత్తేదారులకు వరంగా మారింది. కార్యదర్శులు నామమాత్రంగా ఒకటి రెండుసార్లు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు. ఏడాది గడువు ముగియడంతో గుత్తేదారులు ఇదే అవకాశమని ఎగవేతకు పాల్పడుతుండటంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతోంది. 2021–22లో వారపు సంతకు రూ.2,06,000 బకాయి పడినా అదే గుత్తేదారు 2022–23 బస్టాండు వేలంలో పాల్గొని మళ్లీ రూ.5,07,000 బకాయి పడటం కార్యదర్శి లోపాయికారి ఒప్పందానికి నిదర్శనం. మూడేళ్లుగా ఇదే తంతు కొనసాగుతున్నా కనీసం పర్యవేక్షించి చర్యలు చేపట్టకపోవడం అధికారుల్లో చిత్తశుద్ధి లోపించిందనడానికి నిదర్శనగా నిలుస్తోంది. 2021–22లో వారపు సంత బకాయి రూ.2,06,000, దిన సంత రూ.21,000, బస్టాండు



రూ.61,000, 2022–23లో వారపు సంత బకాయి రూ.2,76,000, బస్టాండు రూ.5,07,000, 2023–24లో వారపుసంత రూ.8,35,000, దిన సంత రూ.4,78,000, బస్టాండు రూ.6,71,000 బకాయిపడ్డారు. మూడేళ్లలో మూడు మార్కెట్ల నుంచి వేలంలో రూ.51.83

లక్షల ఆదాయం లభించింది. డిపాజిటు రూపంలో రూ.21.28 లక్షలు పంచాయతీ ఖాతా వేలం రోజే జమచేయగా రూ.30.55 లక్షలు నేటికీ వసూలు కాకపోవడం కార్యదర్శి నిర్లక్ష్యానికి నిదర్శనగా నిలుస్తోంది. 2023–24లో వారపు సంతకు రూ.6 లక్షలు డిపాజిట్ చెల్లించి వేలంలో రూ.14.35 లక్షలకు పాడుకున్నారు. అలాగే దిన సంతకు రూ.3 లక్షలు చెల్లించి రూ.4.78 లక్షలు, బస్టాండుకు రూ.3 లక్షలు చెల్లించి రూ.6.71 లక్షలకు వేలం పాడారు. అయితే దిన సంత, బస్టాండ్ డిపాజిటు మొత్తాలను కార్యదర్శి స్వాహా చేయడంతో వారపు సంత డిపాజిటు మాత్రమే పంచాయతీ ఖాతాకు జమ చేశారు.

# పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల కొరత

రాయదుర్గం:పట్టణ శివారు ప్రాంతాల్లోని బలహీన వర్గాలు, మురికి వాడల ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల కొరత వేధిస్తోంది. రాయదుర్గం పట్టణంలోని గౌడ, బీటీపీ లేఅవుట్‌లు, భంభంబాబా ఆశ్రమం వద్ద ప్రభుత్వం రూ.80లక్షల వ్యయంతో మూడు అర్బన్ హెల్త్ సెంటర్లను నిర్మించింది. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేసి సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించారు. గతంలో ఈ మూడు కేంద్రాలకు ముగ్గురు వైద్యులను నియమించగా.. అందులో ఇద్దరు ఎనిమిది నెలల కిందట ఉన్నత విద్య కోసం సెలవులో వెళ్లారు. అప్పటి నుంచి రెండు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న ఒకే వైద్యుడు ప్రస్తుతం శిక్షణలు, ఇతర సమావేశాల నిర్వహణకు సరిపోతున్నారు. వారంలో మూడు రోజుల్లో గర్భిణుల పరీక్షలకు మాత్రం కచ్చితంగా హాజరవుతున్నారు. ఒక ఆరోగ్య కేంద్రంలో చికిత్సకు హాజరైతే మరో రెండు చోట్ల ఖాళీగా ఉంటుంది. రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్ నర్సులే వైద్యులుగా కొనసాగుతున్నారు. వారే రోగులకు ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. అత్యవసర సమయాల్లో రోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. పట్టణ శివారు ప్రాంత ప్రజలు సీహెచ్‌సీలకు వెళ్లాలంటే రవాణా ఛార్జీలు భరించాల్సి వస్తుంది. అక్కడ రోగులు అధికంగా వస్తుండటంతో వరుసల్లో నిలిచి చికిత్స పొందాల్సి ఉంటుంది. ఇక ఆరోజు కూలీ పనులు



మానుకోవాల్సి ఉంటుందని పలువురు వాపోతున్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులను గతంలో జిల్లా స్థాయిలోనే నియమించేవారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో నియమించాల్సి ఉండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. జిల్లాలో 25 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉండగా రాయదుర్గం, గుంతకల్లు, అనంతపురంలలో రెండేసి చొప్పున, తాడిపత్రిలో 3, కళ్యాణదుర్గంలో ఒక వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విషయమై జిల్లా నోడల్ అధికారి సుజాతాదేవిని వివరణ కోరగా ఖాళీగా ఉన్న పోస్టులపై ఇటీవల జిల్లా కలెక్టర్‌కు నివేదించాం. త్వరలో వైద్యులను నియమించే అవకాశం ఉందని వివరించారు.

# రద్దుకు తక్షణ నిర్ణయం..

# పునరుద్ధరణలో జాప్యం

అనంతపురంప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఏ మాత్రం చర్యలు లేవు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రైళ్లను రద్దు చేసిన విషయం విధితమే. తర్వాత దశల వారీగా రైళ్లను పట్టాలెక్కించారు. తొలుత రాజధాని రైళ్లు తర్వాత ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ఆ తర్వాత ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించారు. ప్యాసింజర్ రైళ్లను మొన్నటి దాకా ప్రత్యేక ప్యాసింజర్లుగా నడపటంతో ఛార్జీలు ఎక్స్‌ప్రెస్ తరహాలో వసూలు చేశారు. వాటిని కూడా ఇటీవల సాధారణ ఛార్జీలుగా మార్పు చేశారు. ప్రయాణికులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఒకటి, రెండు రైళ్లు ఇప్పటికీ నడవక అనంత రైలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బెంగళూరు దండు–విజయవాడ ప్యాసింజర్ (53506/07) రైలు ఇప్పటికీ పునరుద్ధరించలేదు. కరోనా తర్వాత ప్యాసింజర్ రైలు మాత్రం నడవటం లేదు. తొలుత రైల్వే అధికారులు డబ్లింగ్ పనుల తర్వాత నడుపుతామన్నారు. ఆ తర్వాత ఆ రైలును మరచిపోయారు. ఈ రైలు ఉదయం 8 గంటలకు బెంగళూరులో బయలుదేరితే అనంతపురం, గుత్తి, గుంతకల్లు, డోన్, నంద్యాల మీదుగా విజయవాడకు ఉదయం 6 గంటలకు చేరుకునేది. అనంతపురం నుంచి విజయవాడకు వెళ్లే ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ రైలులోనే వారాంతాల్లో వెళ్లే వారు. ఎక్కువ ప్రయాణ సమయం ఉన్నప్పటికీ తక్కువ ధరతో విజయవాడకు తీసుకెళ్లే రైలు కావడం, జిల్లాలో పగటి వేళలో నడుస్తూ ప్రతి చిన్న రైల్వే స్టేషన్‌లోనూ ఆగుతూ వెళ్తుండటంతో గ్రామీణ ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు సాయంత్రం 7 గంటలకు విజయవాడలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.35 గంటలకు అనంతపురానికి చేరుకొని బెంగళూరు వెళ్లేది. దీంతో పగటి వేళలో బెంగళూరు వైపు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉండేది. ఈ సమయంలో ఇతర రైళ్లు లేకపోవడంతో విజయవాడ ప్యాసింజర్‌కు డిమాండు కొనసాగుతూ




వచ్చింది. అనంతపురం మీదుగా వారానికి ఒక రోజు మైసూర్– శిర్డీ రైలు(16217/18) నడిచేది.ఈ రైలు మైసూర్ నుంచి శిర్డీకి వెళ్లి బుధవారం రాత్రి శిర్డీ నుంచి మైసూర్‌కు వెళుతుంది. జిల్లాకు చెందిన బాబా భక్తులు ఈ రైలులో శిర్డీ వెళ్లడానికి వీలుగా ఉండేది. కరోనా తర్వాత ఈ రైలును తుముకూరు, బళ్లారి మీదుగా శిర్డీకి వెళ్లేలా దారి మార్పు చేశారు.

అప్పట్లో పార్లమెంటు సభ్యులు ఈ రైలు పట్టాలెక్కలేదని అడిగితే బెంగళూరు– గుత్తి డబ్లింగ్ జరుగుతుం డటంతో మార్పు చేశామని చెప్పారు. కానీ డబ్లింగ్ పనులు పూర్తి అవుతున్నాయి. అన్ని రైళ్లు అనంతపురం మీదుగా నడుస్తున్నా ఈ రైలు నడపడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ రైలును తుమకూరు, బళ్లారి మీదుగానే శాశ్వతంగా నడుపుతామని ఇప్పటికే రైల్వే అధికారులు పరోక్షంగా చెబుతున్నారు. ప్రస్తుతం హిందూపురం, అనంతపురానికి చెందిన భక్తులు శిర్డీ వెళ్లడానికి కేవలం బెంగళూరు సిటీ– న్యూఢిల్లీ (12628–27) రైలు మాత్రమే ఉంది. ఈ రైలు కోపర్‌గావ్ దాకా వెళుతుంది. ఈ రైలులో సీట్లు దొరకాలంటే 4 నెలలు ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలి.

# 'రుణాల మంజూరులో..

# అక్రమాలు వెలికితీయండి':ఎమ్మెల్యే



అనంతపురం:రాప్తాడు నియోజకవర్గంలో గత ఐదేళ్లలో మహిళా సంఘాల రుణాల మంజూరులో జరిగిన అక్రమాలను బయటకు తీయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల డీఆర్‌డీఏ పీడీలు, ఏపీవోలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్ని మహిళా సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘానికి ఎంత రుణం ఇచ్చారన్న దానిపై సమగ్రంగా నివేదిక అందజేయాలన్నారు. రుణాల మంజూరులో అక్రమాలకు పాల్పడినట్లు తేలితే ఎవరూ తప్పించుకోలేరని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పూర్తిగా దారి మళ్లినట్లు తెలిసింది. కేవలం ఎస్సీ, ఎస్టీలకే ఉపయోగాల్సిన నిధులను ఇతర అవసరాలకు వాడుకోవడం సరికాదన్నారు. వీటిపై లెక్కలు తేల్చాలన్నారు. వీవోఏల పని తీరు బాగోలేదన్నారు. మహిళలకు జీవనోపాధులు ఏమి కల్పించారో అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి పాల సహకార డెయిరీపై ఆరా తీశారు. డెయిరీలో ఎంత మంది మహిళలు పెట్టుబడి పెట్టారు. ఎంత మందికి ఎంత లబ్ధి చేకూరింది. డెయిరీ స్థితిగతులపై పూర్తి నివేదిక అందజేయాలన్నారు. పింఛన్ల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఒకటో తేదీన గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి అందించాలని ఆదేశించారు.

# గత పాలకుల పాపం.. పురం పురోగతికి శాపం

హిందూపురం: ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం హిందూపురం మున్సిపాలిటీని సర్వ నాశనం చేసింది. 2014–19లో అప్పటి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను అర్ధాంతరంగా రద్దు చేసి, పురపాలికపై అదనపు భారం మోపింది. హిందూపురం వాసుల 50 ఏళ్ల కల అయిన నూతన మార్కెట్ నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారం, ముఖ్యమైన రహదారి విస్తరణ, అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తెదేపా ప్రభుత్వం అంకురార్పణ చేసి ముందుకు తీసుకెళ్తే వాటిని అస్తవ్యస్తం చేసి పట్టణాభివృద్ధిని అటకెక్కించారు. పట్టణంలోని అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.66 కోట్లతో రహదారులు, కాలువల నిర్మాణం, ఉద్యానవనాల ఏర్పాటు తదితర పనులు జరిగేలా చూశారు. ఈ పనులు శరవేగంగా సాగుతున్న దశలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రద్దు చేసింది. ఐదేళ్లలో పెరిగిన ధరలకు అనుగుణంగా ఇటీవలే మున్సిపల్ అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. ఈ పనులు పూర్తి చేయాలంటే రూ.83 కోట్లు అవసరమని నిర్ధారించారు. అంటే పనులు రద్దు చేయడంతో అదనంగా రూ.25 కోట్లు అవసరం అవుతోంది. పట్టణంలో రైల్వే రోడ్ విస్తరణకు ఉన్న న్యాయపరమైన అడ్డంకులను తెదేపా హయాంలో తొలగించారు. విస్తరణ పనులు చేయాల్సిన సమయంలో ప్రభుత్వం




మారింది. రైల్వే రోడ్‌ను విస్తరిస్తామని ముందుకొచ్చిన వైకాపా ప్రభుత్వం ఏమీ చేయలేక చేతులెత్తేసింది. పట్టణంలో రూ.30 కోట్లతో తెదేపా హయాంలో నూతన మార్కెట్‌ను పట్టణ నడిబొడ్డున 4 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. వేలం పాటలు వేయాల్సిన సమయంలో ప్రభుత్వం మారింది. అంతే మున్సిపాల్టీకి ఆదాయం చేకూర్చాల్సిన మార్కెట్ వైకాపా నాయకులకు కామధేనువుగా మారింది. గదుల కేటాయింపు నుంచి మార్కెట్‌లో చిన్నచిన్న పనులు చేయడం వరకు అన్నింటిలోనూ దండుకొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ రూ.192 కోట్లతో నీటిని తీసుకొచ్చే ప్రాజెక్టును నిర్మించారు.

# దశలవారీగా దస్తావేజు రుసుం జమ!

అనంత: గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థలకు అందాల్సిన నిధుల్లో భారీగా కోత పెట్టారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల ఖాతాలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్థానిక సంస్థల నిధులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. పంచాయతీలకు విడుదల కావాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. రెండేళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న స్టాంప్ డ్యూటీ సర్‌ఛార్జీలను దశల వారీగా విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో స్థానిక సంస్థల ఖజానాలకు కొంతలో కొంతైనా ఊరట లభిస్తుంది. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, మండల, జడ్పీలకు జమ కావాల్సిన నిధులన్నీ గత ప్రభుత్వమే వాడేసింది. ఆర్థిక సంఘం నిధులు కూడా వాడేసిన ప్రభుత్వం చివరికి సాధారణ నిధుల్లో కోత విధించింది. ప్రజాప్రతినిధులు అనేక మార్లు నిరసనలు చేసినా గత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. స్థానిక సంస్థల అభివృద్ధిని గత ప్రభుత్వం గాలికొదలడంతో సర్పంచులు అప్పులపాలయ్యారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,044 గ్రామ పంచాయతీలు, 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. స్టాంపు డ్యూటీ సర్‌ఛార్జి ద్వారా ఆయా పంచాయతీలు, మున్సిపాలిటీలకు రూ. 150 కోట్ల వరకు జమ కావాలి. ఈ నిధులు ప్రతి నెలా ఖజానా ద్వారా పంచాయతీ ఖాతాలకు జమ అవుతాయి. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి పంచాయతీల వారీగా ప్రొసీడింగ్స్ ఖజానాకు పంపిస్తారు. ఖజానా శాఖ అధికారులు పంచాయతీలు, జడ్పీ, మండల పరిషత్, మున్సిపాలిటీ ఖాతాలకు నిష్పత్తి ప్రకారం జమ చేస్తారు. గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 1.5 శాతం సర్‌ఛార్జి మూడు భాగాలుగా విభజిస్తారు. ఐదులో మూడో వంతు పంచాయతీలకు, ఒక్కో వంతు చొప్పున జడ్పీ, మండల ప్రజాపరిషత్తులకు విభజించి ఖాతాలకు పంపిస్తారు. ఈ నిధులతో స్థానిక సంస్థలు అనేక అభివృద్ధి పనులు చేయడానికి వెసులుబాటు ఉంటుంది. ఒక మున్సిపాల్టీ లేదా గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే ఇల్లు, స్థలం, వ్యవసాయ పొలం, అపార్ట్‌మెంట్ క్రయ విక్రయాలు జరిగితే స్టాంపు డ్యూటీ సర్‌ఛార్జి స్థానిక సంస్థల ఖాతాలకు జమ చేయాలి. ఉదాహరణకు ఒక స్థిరాస్థి రూ. కోటికి విక్రయాలు జరిగితే అందులో 1.5 శాతం అంటే రూ. 1.5 లక్షలు ఆ ఆస్తి పరిధిలో ఉన్న పంచాయతీ లేదా మున్సిపాలిటీ ఖాతాకు జమ చేయాలి. పంచాయతీ, మండల,జిల్లా ప్రజాపరిషత్తుల ఖాతాకు జమ చేయాల్సిందే. విక్రయించిన ఆస్తి తాలూకూ పేర్ల మార్పులు స్థానిక సంస్థలు చేయాలి. చట్టం ప్రకారం ప్రతి రిజిస్ట్రేషన్‌కు కచ్చితంగా నిర్ణయించిన శాతం సర్‌ఛార్జి స్థానిక సంస్థలకు జమ కావాల్సిందే. గత రెండేళ్ల నుంచి మున్సిపాల్టీలు, గ్రామ పంచాయతీలు, మండల, జడ్పీలకు స్టాంపు డ్యూటీ నిధులు జమ కాలేదు. స్థానిక సంస్థలకు బకాయిగా ఉన్న స్టాంప్ డ్యూటీ సర్‌ఛార్జిని దశల వారీగా జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకేసారి పెండింగ్‌లో ఉన్న నిధులన్నీ జమ చేయడానికి సాధ్యం కాదు. రెండు మూడు నెలల్లో జమ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. రెండేళ్ల నుంచి జమ కాని నిధులను ఖజానా ద్వారా పంచాయతీలు, మున్సిపాల్టీలకు జమ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.




## నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

గట్టు: వానాకాలం సాగు కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని ఎరువుల దుకాణాల యజమానులకు వ్యవసాయ సహాయ సంచాలకురాలు (ఏడీఏ) సంగీతలక్ష్మి సూచించారు. మండల పరిధిలోని మాచర్లలో ఉన్న మన గ్రోమోర్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. కేంద్రంలోని పురుగు మందులు, రికార్డులు, విత్త నాల నిల్వలను ఆమె పరిశీలించారు. కాలం చెల్లిన పురుగుమందులు, నాణ్యతలేని విత్తనాలను రైతులకు విక్రయించొద్దన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగు మందులను దుకాణంలో ఉంచు కోవద్దని హెచ్చరించారు.

ప్రభుత్వం సూచించిన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలని చెప్పారు. రైతులకు నకిలి విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. నిల్వ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు లానికి సంబంధించి సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి రాధ ఒక ప్రకటనలో తెలిపారు. 133 సంచుల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 60 శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వను న్నామని పేర్కొన్నారు. 30 కిలోల సంచి ధర రూ. 2,790 కాగా, సబ్సిడీపై రైతులు రూ. 1,674 చెల్లించాల్సి ఉంటుందని తెలి పారు. విత్తనాలు కావాల్సిన రైతులు భూమికి సంబంధించిన పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు కాపీలతో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.

### పర్యావరణ విధ్వంసం..

# పట్టించుకోని అధికారగణం

నాగలాపురం:ఈ కాలువ నీటికి తోడు ఊట కాలువల వెంబడి రైతులు పంటలు సాగు చేస్తారు. సిరులు పండిస్తారు. గత వైకాపా ప్రభుత్వ పెద్దల కన్ను నదిలోని ఇసుకపై పడింది. ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకొని రూ.వందల కోట్లు సంపాదించారు. సత్యవేడు నియోజకవర్గంలో వైకాపా నేతలు గ్రావెల్, మట్టితో పాటు ఇసుక దందా కొనసాగించారు. తెదేపా ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందించగా.. వైకాపా పాలనలో టన్ను రూ. 475 నుంచి రూ. 650 మేర ధర నిర్ణయించి విచ్చలవిడిగా అమ్మకాలు సాగించారు. లారీ ఇసుకను అక్రమంగా తమిళనాడుకు తరలించి రూ.లక్ష మేరకు విక్రయించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీకాంత్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కనుసన్నల్లో దందా సాగించారు. ఈ దందాపై కోర్టు కేసులు పెరగటంతో 2022 అరణియార్‌లో ఏవిధమైన యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టకుండా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించాలని జాతీయ హరిత ట్రైబ్యునల్ సూచించింది. ఇసుక అక్రమ రవాణా ఆగకపోవడంతో అధికారుల వైఫల్యంపై కారణికి చెందిన దాసు మణికంఠయ్య కేసు వేయడంతో ఇసుక తవ్వకాలు చేసిన వ్యక్తులకు ఎన్జీటీ రూ. 2,10,41,210 జరి మానా విధించింది. గతఏడాది కారణికి చెందిన న్యాయవాది హేమకు మార్ వేసిన కేసుతో నదిలోని 11కి.మీ.ల దూరంలో ఇసుక తవ్వకాలను ఎన్జీటీ నిషేధించింది. ఇసుక తవ్వకాలు చేసిన నిర్వాహకులకు రూ. 18 కోట్ల జరిమానా విధించింది. దీంతో నదిలోని 18 ఇసుక రేవులను



సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేసినట్లు అప్పటి గనులశాఖ రాష్ట్ర సంచాలకులు వీజీ వెంకటరెడ్డి ప్రకటించినా చర్యలకు వెనకడుగు వేశారు. 2022 మే 2వ తేదీతో జేపీ సంస్థకు ఇసుక తవ్వకాల లీజు గడువు ముగిసినా తవ్వకాలు మాత్రం ఈ ఏడాది ఏప్రిల్ వరకు మరో పేరుతో కొనసాగించారు. పగలు రాత్రి తేడా లేకుండా సాగిన తవ్వకాలకు అరణియార్ పరివాహక కాలువ ఛిద్రమైంది. నదిలో మేట వేసిన ఇసుకను మాత్రమే తవ్వాల్సి ఉండగా.. వైకాపా నేతలు మాత్రం 20 అడుగులకు పైగా తవ్వారు. ఫలితంగా జలకళతో ఉండే కాలువ పిచ్చిమొక్కలతో చిట్టడవిలా మారింది.

# ప్రజల పథకంపై నిర్దయ



సూళ్లూరుపేట: పురపాలక సంఘాల్లోని ప్రజలందరికీ స్వచ్ఛమైన రక్షిత నీటిని అందించాలన్న బృహత్తర లక్ష్యం.. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) నిధులతో చేపట్టిన పనులు అటకెక్కాయి. గత ప్రభుత్వం తాగునీటి పనుల్లోనూ నిర్దాక్షిణ్యంగా వ్యవహరించింది. బిల్లు చెల్లింపులు అడ్డుకోవడంతో గుత్తేదారు పనులు ఆపేసి మధ్యలోనే వెళ్లిపోయారు. ప్రస్తుతం గుక్కెడు నీటికి పట్నంవాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. అసంపూర్తిగా ఉన్న తాగునీటి పథకాల పనులను రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో ఏఐఐబీ బృంద సభ్యులు పరిశీలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాకతో పనుల పూర్తిపై ఆశలు చిగురించాయి. నెల్లూరు ప్రజారోగ్యశాఖ సర్కిల్ పరిధిలోని సూళ్లూరుపేట, నాయుడుపేట, పుత్తూరు, అద్దంకి, కనిగిరి, చీమకుర్తి, గిద్దలూరు పురపాలక సంఘాలతోపాటు చిత్తూరు నగరపాలక సంస్థలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత తాగునీటి ఎద్దడి పరిష్కారానికి 2018లో ఏఐఐబీ రూ. 559 కోట్లు నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది. అప్పటి తెదేపా ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ వాటర్ సప్లయ్ అండ్ సీపేజ్ మేనేజ్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు ఫేస్-1 కింద రూ. 559 కోట్లను కేటాయించారు. 2018 సెప్టెంబరులో సాంకేతిక అనుమతులు వచ్చాయి. టెండర్లను ఎన్‌సీసీ దక్కించుకుంది. 2019 ఫిబ్రవరిలో ఒప్పందం కుదరగా రెండేళ్లలో పనులు పూర్తిచేయాల్సి ఉంది. తదనంతరం వైకాపా ప్రభుత్వం రావడంతో పనుల్లో జాప్యం ఏర్పడింది. తదనంతరం గతేడాది ఫిబ్రవరి వరకు గడువు పొడిగించారు. కొవిడ్ తర్వాత గుత్తేదారు అన్నిచోట్లా చురుగ్గా పనులు ప్రారంభించారు. ట్యాంకుల నిర్మాణం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నుంచి గొట్టాల వేయడం, ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు వీధుల్లోనూ వీలుగా పైపులైన్లు సైతం చేపట్టారు. అయితే బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా గుత్తేదారులు పనులు చేయడం ఆపేసి, సామగ్రిని సైతం తీసుకెళ్లిపోయారు. సూళ్లూరుపేట, నాయుడుపేట పురపాలక సంఘాల్లో శాశ్వత తాగునీటి ఎద్దడి నిర్మూలనకుగాను 2018లో ఏఐఐబీ రూ. 237.63 కోట్లు మంజూరు చేసింది. సూళ్లూరుపేటకు రూ. 112.19 కోట్లు, నాయుడుపేటకు రూ. 125.44 కోట్లు కేటాయించారు. ఏఐఐబీ వాటా రూ. 166.34 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 71.29 కోట్లు.

ఇప్పటివరకు పనులు చేసినందుకుగాను ఏఐఐబీ రూ. 56.83 కోట్లు విడుదల చేయగా ఆ మేరకు సూళ్లూరుపేట, నాయుడుపేటలో ఇప్పటి దాకా 35 శాతం మేర పనులు పూర్తయ్యాయి. సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు చెరువులో రెండువేల ఎంఎల్ సామర్థ్యంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించాల్సి ఉంది. ఈ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. నాయుడుపేట వద్ద 1,417 ఎంఎల్ సామర్థ్యంతో ఏర్పాటు చేయాల్సిన ఎస్ఎస్‌ట్యాంకు పనులు కొద్దిమేర జరిగాయి.

పుత్తూరు పురపాలక సంఘానికి తాగునీటి అందించేందుకు శ్రీకాళహస్తి సమీపాన కండలేరు-పూండి కాల్వ నుంచి 55 కి.మీ. పైపులైన్ వేయాల్సిఉండగా 35 కి.మీ. మాత్రమే జరిగాయి. రాయపేడు, లక్ష్మీపురం వద్ద సంపుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

### గూడూరు టు రేణిగుంట

# మధ్య మూడో రైలు మార్గం!



గూడూరు: గూడూరు రైల్వే జంక్షన్‌కు రోజూ 80 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. విజయవాడ-గూడూరు మధ్యలో మూడో లైన్ ప్రాజెక్టులు చాలా వరకు పూర్తయ్యాయి. ఇటు గూడూరు-రేణిగుంట, గూడూరు-చెన్నై మధ్య ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందులో గూడూరు-రేణిగుంట మూడో రైలు మార్గం ఏర్పాటుకు సుముఖత వ్యక్తం కాగా 'పీఎంగతిశక్తి' కార్యక్రమంలో దీనిని తీసుకొచ్చారు.

ఈ మేరకు దక్షిణ, మధ్య రైల్వే ప్రణాళిక చేయగా అధికారులు పనులు, భూసేకరణ ప్రక్రియ చేపట్టనున్నారు.

హైస్పీడ్ రైళ్లకు అనుసంధానం.. ఇప్పటికే గూడూరు వరకు ఉన్న మూడో రైలు మార్గం ఇటు విస్తరిస్తే రాష్ట్ర రాజధాని అమరావతికి మరింత వేగంగా రైళ్లు వెళ్లే అవకాశం ఉంది. ఈ మార్గంలో హైస్పీడ్ రైళ్లు పరుగెత్తించడానికి ఏర్పాట్లు చేపట్టనున్నారు. గ్రామాల్లో అండర్ పాస్‌లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఈ మార్గంలో 36.58 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉంది. కృష్ణపట్నం పోర్టుకు ఇది మరింత అనుసంధానం కానుంది. ఇక్కడి నుంచి సరకు రవాణా సులభం కానుంది.

అటు కర్ణాటక, తమిళనాడుకు దగ్గర మార్గం అవుతోంది. అటు విజయవాడ, విశాఖ అనుసంధానం కానున్నాయి. పోర్టు నుంచి సరకు రవాణాతో పాటు రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర ప్రయాణికులు ఇటు తిరుమల శ్రీవారి దర్శనానికి సులభంగా రావడానికి అవకాశం ఉంది.

# స్వచ్ఛత ఇంకెంత దూరం?

## ఇంటింటా చెత్త సేకరణకు వాహనాలు, సిబ్బంది కొరత

ఇచ్ఛాపురం, శ్రీకాకుళం :జిల్లాలోని నగర, పురపాలికలు స్వచ్ఛ ప్రాంతాలుగా మార్చాలంటే ప్రభుత్వానికి ఇంకా చాలా చిత్తశుద్ధి అవసరం. శ్రీకాకుళం నగరపాలిక, ఆమదాలవలస, పలాస, ఇచ్ఛాపురం పురపాలికల్లో రోజుకు 126 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో 110 టన్నుల చెత్త సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయినా చాలా ప్రాంతాల్లో చెత్త కన్పిస్తోంది. సేకరించిన చెత్తను పూర్తిస్థాయిలో ప్రాసెస్ చేసేందుకు అనుకూలంగా డంపింగ్‌యార్డులను నవీకరించాల్సి ఉంది. యార్డుకు చేరిన చెత్తను విభజించి, కుండీలు, చప్టాల ద్వారా ఎరు వుగా మార్చేందుకు ఇంకా నిర్మాణాలు, వసతులు సమకూర్చాల్సి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తి స్థాయిలో సేకరించి, మొత్తాన్నీ విశాఖపట్నం విద్యుదుత్పత్తి కేంద్రానికి పంపించాల్సి ఉండగా ఇందుకూ వాహనాల కొరత ఉంది. ఇచ్ఛాపురాన్నే తీసుకుంటే ఇక్కడ రోజుకు టన్ను పాలిథిన్ వ్యర్థాలను సేకరిస్తున్నారు. అంటే వారానికి ఏడు టన్నులు కాగా పూర్తి స్థాయిలో సేకరిస్తే ఇది పది టన్నులకుపైనే ఉంటుంది. ఇందులో నాలుగు టన్నులు మాత్రమే విశాఖపట్నానికి పంపిస్తున్నారు. దాదాపు అన్ని చోట్లా ఇదే సమస్య ఉంది. రీసైకిల్ కాని పాలిథిన్‌వ్యర్థాలు ఇంకా పెద్దమొత్తంలో కనబడుతున్నాయి. వీటి నిషేధాన్ని కఠినంగా అమలు చేయాల్సి ఉంది. కాలువలు,రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో వీటిని పడేస్తుండటంతో ఇబ్బందిగా మారుతోంది. నేషనల్ గ్రీన్‌కోర్ ఆదేశాల మేరకు రిసైకిల్ అయ్యే ప్లాస్టిక్ విశాఖ పట్నంకు తరలిస్తుండగా,



రీసైకిల్ కాని ప్లాస్టిక్ ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోతోంది. శ్రీకాకుళం నగరం చాపురం ప్రాంతంలోని ఓ వీధిలో రహదారిపై చెత్త నగరంలో పారిశుద్ధ్యం కోసం నెలకు సుమారు రూ. 65 లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది 500 మంది, రెగ్యులర్ సిబ్బంది 73 మంది ఉన్నారు. గతేడాది విలీన పంచాయతీలు నగరపాలికలో కలిసిపోవడంతో మరో 150మంది సిబ్బంది అవసర ముంది.

అందుబా టులో 42 వాహనాలుండగా మరో 15 అవసర ముంది. ఇక్కడ సేకరిస్తున్న చెత్తలో 25-30 టన్నులు విశాఖపట్నంలోని ఎనర్జీ ప్లాంట్‌కు పంపిస్తున్నారు,25 టన్నుల వరకు స్థానిక ఖాజీపేటలోని వర్మీ కంపోస్టు తయారీ,బయోగ్యాస్ ప్లాంట్‌లకు తరలిస్తున్నారు. చెత్త సంపదకేంద్రపూర్తిస్థాయిలో చాలకపోవడంతో దాన్ని అభివృద్ధి చేస్తున్నారు. సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు లేఖ రాశామని, అనుమతి రాగానే ఒప్పంద ప్రాతిపదికన కార్మికులను నియమించేందు కు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు.

# ఈ పరిసరాలకు మోక్షమెన్నడు..?

తిరుమల:తిరుమల నారాయణగిరి ఉద్యానవనం క్యూలైన్లలో పారిశుద్ధ్య నిర్వహణలో వైఫల్యంపై తితిదే ఈవో జె.శ్యామలరావు సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. అయినా తిరుమలలో చాలా ప్రదేశాల్లో పారిశుద్ధ్య నిర్వహణను ఆరోగ్యశాఖ అలక్ష్యం చేస్తోంది. దీంతో పరిసరాల పరిశుభ్రత లోపించడంతోపాటు భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. సర్వదర్శనం భక్తులు వెళ్లే క్యూలైన్ల సమీపంలోని నారాయ ణగిరి షెడ్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 సమీపంలో వ్యర్థాలను సకాలంలో పారిశుద్ధ్య సిబ్బంది తొలగించడం లేదు. స్థానిక ఆళ్వార్‌ట్యాంక్ వద్ద క్యూలైన్ల పక్కనే పెద్దయెత్తున చెత్త పేరుకపోయినా



తొలగించేవారు లేరు. అదేవిధంగా ఆళ్వార్ ట్యాంక్ వద్ద క్యూలైన్‌కు సమీపంలో ఉన్న మరుగుదొడ్డి మరమ్మతులకు గురై డ్రైనేజీ మురుగు నీరు బయటకు రావడంతో భక్తులు దుర్వాసనతో ఇబ్బందిపడు తున్నారు. తిరుమలలో వివిధ ప్రాంతాలు, అతిథిగృహాల వద్ద పోగుపడిన చెత్తను సకాలంలో తొలగించడం లేదు. దీంతో డస్ట్‌బిన్లు నిండి వ్యర్థాలు చుట్టూ పడుతూ దుర్వాసన వస్తోంది. తిరుమల వ్యాప్తంగా పాదరక్షల నిర్వహణ కోసం పలుప్రాంతాల్లో పాదరక్షలను భద్ర పరిచేందుకు కేంద్రాలను ఏర్పాటుచేశారు. శ్రీవారి ఆలయం ఎదుట పాదరక్షల కేంద్రాలను ఏర్పాటుచేశారు. నారాయణగిరి షెడ్ల వద్ద సర్వదర్శనం భక్తులు వెళ్లే మార్గంలో పాదరక్షల భద్రపరిచే కేంద్రాన్ని తితిదే నిర్మించినా ఇప్పటికీఅది ప్రారంభం కాలేదు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టిసారించి భక్తులు ఎక్కువగా సంచరించే ఆలయం, క్యూలైన్ల ప్రాం తాల్లో పాదరక్షలను భద్రపరిచే కేంద్రాలను సమర్థంగా వినియో గించుకునేలా ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

## గుంతకల్లు ఎంపీడీఓ కార్యాలయంలో మాయ!

అనంతపురం : అభివృద్ధి పనులకు వినియోగించాల్సిన నిధులను కొందరు అధికా రులు.. అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై కాజేశారు. గుంతకల్లు ఎంపీడీఓ కార్యాలయం వేదికగా సుమారు రూ. 85 లక్షల వరకూ ఆరగించినట్లు సమాచారం. గతంలో పనిచేసిన కొందరు అధికారులు, వైసీపీ ప్రజాప్రతినిధులు ఏకమై స్వాహా చేశారని విశ్వసనీయంగా తెలిసింది. పనులు సక్రమంగా చేయకుండా జేబులు నింపుకున్న ఈ వ్యవహారం గురించి జడ్పీ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదులు వెళ్లినా.. ఎలాంటి స్పందన లేదని అంటున్నారు. ఈ క్రమంలో ఏకంగా ఒక మహిళా ఉద్యోగి సొంత ఖాతాకు రూ. 20 లక్షలు మళ్లించారని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు, నాయకులు కలిసి నాలుగేళ్లలో రూ. 60 లక్షల నుంచి రూ. 85 లక్షలు కాజేశారని తెలిసింది. కలెక్టర్ దృష్టి సారిస్తే ఈ అవినీతి బాగోతం బయటపడుతుందని అంటున్నారు. గుంతకల్లు మండలంలో గతంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు.

# అక్రమ తవ్వకాలు అడ్డుకోలేరా?

నరసరావుపేట:మట్టి మాఫియా స్వార్థానికి కొండలు కరిగిపోతున్నాయి. అక్రమంగా తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. భారీయంత్రాలు పెట్టిరాత్రిపగలు తవ్వకాలు చేసి మట్టి తరలిస్తున్నారు. కొన్నాళ్లుగా నిరంతరాయంగా తవ్వకాలు జరుగుతుండటంతో కొండ ప్రాంతంలో భారీ గోతులు ఏర్పడి వర్షపునీరు నిలిచి చెరువును తలపిస్తోంది. ప్రజాప్రతినిధి అండతో ఇద్దరు అనుచరులు యథేచ్ఛగా కొండను తవ్వుతున్నారు. అధికార పార్టీ అండతో యథేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నాయి. భూగర్భగనులశాఖ నిఘా విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి అక్రమ తవ్వకాలను నిర్ధారించి రూ.లక్షలు జరిమానా వేసినా తవ్వకాలు ఆగకపోవడం కొసమెరుపు. ఇదీ నకరికల్లు మండలం త్రిపురాపురం కొండలో అక్రమ తవ్వకాలు తీరు. నకరికల్లు మండలం త్రిపురాపురం కొండలో నాణ్యమైన గ్రావెల్ లభిస్తోంది. అద్దంకి-నార్కట్‌పల్లి రహదారికి సమీపంలోనే కొండ ఉండటం,మట్టి తవ్వకాల ప్రాంతం వరకు మార్గం ఉండటంతో భారీయంత్రాలు పెట్టి కొండను కొల్లగొడుతున్నారు. మండలానికి చెందిన ఇద్దరు



స్థానిక అధికారపార్టీ నేతలు మట్టి తవ్వకాలు, తరలింపులో కీలకపాత్ర పోషిస్తున్నారు. మట్టితో వ్యాపారం చేస్తున్నారు. నరసరావుపేట పట్టణం పరిసరాల్లో ప్రైవేటు వెంచర్లు భారీగా రావడం వీరికి కలిసొచ్చింది.

# చెత్త సేకరణలో ఆదాయ మార్గాలు

కరీంనగర్ :నివాసిత ఇళ్ల నుంచి గత కొన్నేళ్లుగా చెత్త సేకరణకు నెలవారీ రుసుము వసూలు చేస్తుండగా.. అదే తరహాలో వాణిజ్య సంస్థలు, దుకాణాల నుంచి చెత్త సేకరణను పూర్తిగా ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ మాదిరిగా ప్రధాన, అంతర్గత రహదారులలో ఉన్న దుకాణాల నుంచి చెత్త తీసుకెళ్లడానికి ప్రైవేటు ఏజెన్సీకి టెండర్ ద్వారా అప్పగించేందుకు కసరత్తు చేస్తున్నారు. నగర పాలికకు ఆదాయం పెరగడంతోపాటు బల్దియాపై భారం తప్పనుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. త్వరలోనే టెండర్ నిర్వహించి ఆదాయం పెంచుకుంటామని నగర మేయర్ వై.సునీల్‌రావు తెలిపారు. నగరంలోని దుకాణాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, మెస్‌లు, కిరాణ దుకాణాలు, గెస్ట్ హౌస్ తదితర వాణిజ్య సంస్థల ద్వారా వచ్చే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు టెండర్ నిర్వహించనున్నారు. వీటి కోసం ప్రస్తుతం నాలుగు ట్రాక్టర్లు, 16 మంది కార్మికులు పని చేస్తుండగా ఏడాదికి రూ.30 లక్షలు ఖర్చు అవుతుంది. ఆ మొత్తాన్ని యూజర్ ఛార్జీల చొప్పున వసూలు చేస్తున్నారు. పైగా ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇళ్ల తరహాలోనే వీటికి ప్రైవేటుగా అప్పగించేలా వివరాలు సేకరించారు. రూ.40 లక్షలకు తగ్గకుండా ఆదాయం వచ్చేలా కార్యాచరణ తీసుకుంటున్నారు. నగరపాలికకు సైతం కార్మికులు,



నాలుగు ట్రాక్టర్లు ఇతర డివిజన్ అవసరాలకు వినియోగించుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. ప్రతి దుకాణం నుంచి, సంస్థ నుంచి ప్రైవేటుగా చెత్త సేకరించనున్నారు. ప్రస్తుతం రాత్రి, ఉదయం చెత్తంతా రోడ్ల మీద పడేస్తున్నారు. పారిశుద్ధ్య పనులకు విఘాతం కలుగుతుంది. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా చెత్తను సేకరించి యూజర్ ఛార్జీలు వసూలు చేయనున్నారు. చెత్త వేసినా, వేయకపోయినా ప్రతి దుకాణం నుంచి నిర్ణీత మొత్తాన్ని వసూలు చేస్తారు. రోడ్డుపై చెత్త వేయడం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. స్వచ్ఛ ఆటోలు కేవలం నివాసిత ఇళ్ల నుంచే చెత్తను క్రమం తప్పకుండా తీసుకెళ్లే అవకాశాలుంటాయి. ప్రస్తుతం కొన్ని డివిజన్లలో వాణిజ్య సంస్థలకే ప్రాధాన్యం ఇస్తూ ఇళ్ల నుంచి చెత్తను తీసుకేళ్లేందుకు మొండికేస్తున్నారు.

# కబ్జాదారుల ఆగడాలకు ముకుతాడు

పెద్దపల్లి కలెక్టరేట్: ప్రభుత్వ స్థలాలు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. రూ.కోట్ల విలువైన భూములు హారతికర్పూరంలా కరిగిపోతున్నాయి. చెరువు శిఖం భూములు కనుమరుగవుతున్నాయి. ఆయా అంశాలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు ప్రారంభించారు. ఇందులో రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, గనుల శాఖలను భాగస్వామ్యం చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించారు. ఎక్కడ అడుగు స్థలం కబ్జాకు గురయినా అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు.జిల్లాలో ఇప్పటి వరకు భూముల కబ్జాపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. ఇక నుంచి ఎక్కడ చిన్న కబ్జా జరిగినా అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సత్వరం విచారణ చేపడతారు.శిథిలమైన ప్రభుత్వ భవనాలు, భూసేకరణ చేసిన భూములు, ప్రభుత్వ స్థలాల్లో అంగుళం కబ్జాకాకుండా నిరంతరం



పర్యవేక్షించనున్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో హద్దులు నిర్ణయిస్తారు.గత కొన్నాళ్లుగా చెరువులు, కుంటల శిఖం భూములు రీసర్వేకు నోచుకోవడంలేదు. ఆయకట్టు రైతులు మొరపెట్టుకున్నా. .అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.

# అక్కరకు రాని అభివృద్ధి పనులు



గోదావరిఖని: అధికారులు, పాలకుల అనాలోచిత అభివృద్ధి పనులతో రామగుండం ప్రజలకు పాట్లు తప్పడం లేదు. అవసరమైన చోట పనులు చేపట్టకుండా.. అవసరం లేనిచోట చేపట్టడంతో ప్రజాధనం వృథా అవుతుంది. రామగుండం నగరపాలికలో గత రెండు దశాబ్దాల్లో ఇలా రూ.కోట్ల పనులు జరిగాయి. ఈ ప్రాంతాభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వాటిని సక్రమంగా వినియోగించి ప్రజలకు సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు స్థానిక అవసరాలను గుర్తించకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తి చేసిన నిర్మాణాలను వినియోగంలోకి తేవడంలో వారు నిర్లక్ష్యం చూపుతున్నారు. పలు నగరపాలిక భవనాలు వినియోగానికి నోచుకోకుండానే శిథిలమౌతున్నాయి. సుమారు ఏడేళ్ల క్రితం నగరపాలక కూరగాయల మార్కెట్పైన రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.1.1 కోట్లతో రేకుల షెడ్లు నిర్మించారు. కూరగాయల వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. శిథిల కూరగాయల మార్కెట్ భవనానికి అవసరమైన మరమ్మతులు చేసి వ్యాపారాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే వినతులను ఏమాత్రం పట్టించుకోని పాలకవర్గం పై అంతస్తులో నిర్మాణాలు చేపట్టింది. ఇదేమంటే నగరంలో రోడ్లపైన అమ్మకాలు చేపట్టే చిరు వ్యాపారులను మార్కెట్ పైఅంతస్తులోకి తరలిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు. కింది అంతస్తులోనే వ్యాపారాలు లేక ఇబ్బంది పడుతుండగా పై అంతస్తులోకి వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితుల్లేవు. నగరపాలిక ప్రాంతంలోనే అతి పెద్ద వారాంతపు సంత గోదావరిఖనిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు రూ.4 కోట్లతో నగరంలోని వారాంతపు సంతల్లో షెడ్లు నిర్మించారు. ఇందులో నగరంలోని వారాంతపు సంతల్లో దాదాపుగా సరిపోయే రీతిలో షెడ్లు నిర్మాణం చేపట్టగా గోదావరిఖనిలో మాత్రం అయిదో వంతు గద్దెలపైన మాత్రమే షెడ్లు వేశారు.

మిగతా గద్దెలపై వ్యాపారాలు చేసుకునే వారు ఎండ, వానలకు గొడుగులను రక్షణగా పెట్టుకుంటున్నారు. గోదావరిఖనిలోని కూరగాయల మార్కెట్ భవనంపై అంతస్తులో నిర్మించిన షెడ్లను వారాంతపు సంతలో నిర్మించి ఉంటే వ్యాపారులు,ప్రజల ఇక్కట్లు తప్పడంతో పాటు నిధులు సద్వినియోగమైన ట్లుగా ఉండేది. ఇప్పుడేమో మార్కెట్ పై అంతస్తులో నిర్మాణాలు నిరుపయోగమై నిధులు వృథా కాగా వారాంతపు సంతలో పాట్లు తప్పడం లేదు. నిరుపయోగ నిర్మాణాలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తాం. నిధుల లభ్యత ప్రకారంగా అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా మంత్రి, ఎమ్మెల్యే చొరవతో రామగుండం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నారు. త్వరలోనే అభివృద్ధిలో రామగుండం ఆదర్శంగా నిలవనుంది.

# కాలుష్యం చెర.. వీడేదెన్నడు?

జగిత్యాల:నీటి వనరులు, భూగర్భ జలాలను మురుగు నీరు కలుషితం చేస్తోంది. మురుగునీటిని శుద్ధి చేయడం, రీసైకిల్ చేసిన జలాన్ని సమీపంలోని నీటి వనరుల్లోకి వదిలే దిశగా స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 పథకం కింద రాష్ట్రంలోని అన్ని పురపాలికల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంటు ప్లాంటు(ఎస్‌టీపీ)లు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఎస్‌టీపీల నిర్మాణం కోసం తమవంతు వాటాగా 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం కింద నిధులు కేటాయించేలా పథకానికి రూపకల్పన చేసింది. ఉమ్మడి జిల్లాలో సిరిసిల్లలో అప్పటికే పనులు ప్రారంభం కాగా మిగతా 13 మున్సిపాలిటీల పరిధిలో ఎస్‌టీపీలు ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వ హయాంలో అంచనాలు రూపొందించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి రెండేళ్లు దాటుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. పరిపాలన అనుమతులు, రాష్ట్ర వాటా కింద నిధులు కేటాయింపులో జాప్యం ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఎస్‌టీపీల ఏర్పాటు కోసం పట్టణ జనాభా ఆధారంగా రోజుకు సగటున వినియోగించిన నీటిని లెక్కిస్తారు. ఒక వ్యక్తి రోజుకు సగటున 135 లీటర్ల నీరు వినియోగిస్తారని అంచనా. వినియోగించిన నీరు కాలువల్లో ప్రవహిస్తూ శివారు ప్రాంతాలకు చేరేలోపు ఇంకిపోవడం, ఆవిరి అవుతుంటుంది. ఇదంతా 30 శాతం వరకు ఉంటుండగా, తక్కిన మురుగునీటి అంచనాకు అనుగుణంగా ఎంత సామర్థ్యంతో ఎస్‌టీపీ నిర్మించాలనేది ఖరారు చేస్తారు. ఇందుకోసం పట్టణంలో కాలువల ద్వారా మురుగునీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను గుర్తిస్తారు. ఎస్‌టీపీ నిర్మించేందుకు, సామర్థ్యానికి అనుగుణంగా 2 నుంచి 3 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరిస్తారు. కాలువల ద్వారా వచ్చిన మురుగునీటిని ఎస్‌టీసీలోకి తరలించేందుకు వీలుగా అనుసంధాన( ఇంటర్‌సెప్షన్) పైపులైన్ నిర్మిస్తారు. పైపులైన్ ద్వారా తరలించిన మురుగునీటిని ఎస్‌టీపీలో శుద్ధి చేస్తారు. అనంతరం శుద్ధ జలాన్ని సమీపంలోని నీటి వనరుల్లోకి వదులుతారు. మురుగునీరు కారణంగా కాలుష్యమవుతన్న నదులపై జాతీయ స్థాయిలో చర్యలకు ఉపక్రమించిన జాతీయ హరిత ప్రత్యేక న్యాయస్థానం(నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్), రెండో ప్రాథమ్యంగా రాష్ట్రాల్లోని మున్సిపాలిటీలపై దృష్టిసారించింది. ఈ క్రమంలో సత్వరం సక్రమమైన చర్యలు తీసుకోకుంటే భారీ జరిమానా విధిస్తామని



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించింది. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఎస్‌బీఆర్( సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్) సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్‌టీపీలు నిర్మించేందుకు సన్నాహాలు చేసింది. ఈ మేరకు ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులు సైతం సిద్ధం చేశారు. ప్రజారోగ్యశాఖ పర్యవేక్షణలో చేపట్టే ఎస్‌టీపీల నిర్మాణాలు రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం గతేడాదే ఆమోదం తెలిపినప్పటికీ పరిపాలన అనుమతులు, నిధుల కేటాయింపులో జాప్యం కారణంగా నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఎస్‌టీపీలు ఏర్పాటు చేసేందుకు రూ.145 కోట్లు అవసర మని అంచనాలు రూపొందించగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.69 కోట్లు, రూ.77 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఇవి కాకుండా బల్దియాల పరిధిలో కాలువలు సక్రమంగా లేకపోవడం, రహదారులు వెడల్పుగా లేని ప్రాంతాల్లో భూగర్భ కాలువలు నిర్మించి ఎస్‌టీపీలకు అనుసంధానించాలని ప్రజాప్రతినిధుల నుంచి వినతులు వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో 201 కి.మీ మేర భూగర్భ కాలువలు నిర్మిం చాల్సి ఉంటుందని నిర్ధారించారు. వీటికి ఒక్కో కి.మీ కనీసం రూ.70 లక్షల చొప్పున రూ.141 కోట్లు అవసరమని ఇంజినీరింగ్ అధికారులు అంచనాకు వచ్చారు. వీటికి కేంద్ర ప్రభుత్వం వాటా విషయంలో స్పష్టత లేదు.

# గ్రీన్‌సిటీలో పెచ్చుమీరిపోతున్న అక్రమాలు



మంచిర్యాల:మున్సిపాలిటీకి అప్పగించిన రోడ్లను సైతం ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నారు. కార్మెల్ స్కూల్ నుంచి గ్రీన్‌సిటీకి వెళ్లే ట్కప్లె ఓవర్ గోడ పక్కనే రోడ్డు ఉంది. ఆరోడ్డు పక్కనే ఉన్న కొద్ది పాటి స్థలం(ఈ స్థలం లే-అవుట్ చేసినప్పుడు రోడ్డు కింద మున్సిపాలిటీకి అప్పగించారు)లో రెండు రూమ్‌లు నిర్మించేందుకు ఓవ్యక్తి సిద్ధమయ్యాడు. గ్రీన్‌సిటీలో బట్టలు ఇస్త్రీ చేస్తూ, ఇండ్లలో పాచి పనులు చేసే వ్యక్తి కుటుంబానికి ట్కప్లె ఓవర్ గోడ పక్కన ఉన్న ల్యాండ్‌ను గ్రీన్‌సిటీలో ఉండే ఓ పెద్ద మనిషి విక్రయిం చిన ట్లు తెలిసింది. సదరు వ్యక్తి తన ఊరిలో ఉన్న కొద్దిపాటి స్థిరాస్తులు విక్రయించి రూ.4 లక్షలు ఇచ్చికొన్నట్లు సమాచారం.

ఆ స్థలంలో ముందు చిన్న టేలా పెట్టుకున్నాడు. ఆపై అదే స్థలం(మున్సిపాలిటీ)లో శనివారం ఉదయం రూమ్‌లు కడుతున్నారనే సమాచారమందుకున్న 'నమస్తే తెలంగాణ' అక్కడకి వెళ్లి ఫొటోలు తీసింది. అదే సమయంలో అక్కడికి టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం వచ్చారు.

విషయం తెలుసుకున్న పెద్ద మనిషి తనపైకి ఎక్కడ వస్తుందోనని సాయంత్రం నిర్మించిన పునాది నుంచి రాళ్లు తీసి రాళ్లవాగు ప్రహరీ పక్కన పెట్టేశారు. దీంతో ఆ బరువు తట్టుకోలేక రాళ్ల వాగు ప్రహరీ 30 మీటర్ల నుంచి 35 మీటర్ల వరకు కూలిపోయి.. వాగులో పడిపోయింది.

దీంతో కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగించే మార్గంలో ఇలా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేయడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అత్యాశకుపోయి రాళ్లవాగు ప్రహరీ కూలేందుకు కారణమైన వ్యక్తులపై మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుంటారా.. లేదా అనేది వేచి చూడాలి.

ఉదయం ఈ అక్రమ కట్టడాన్ని పరిశీలించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకుందామని 'నమస్తే తెలంగాణ' వారిని సంప్రదించగా ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు..

# అసంపూర్తి పనులు..
# మౌలిక వసతుల కరవు..?

పెద్దపల్లి :సుల్తానాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి కింద రూ.20 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు నిర్మాణం గోడలకే పరిమితమైంది. పెద్దపల్లి పట్టణం మచిలిఖేడ ప్రాథమిక ఉర్దూ పాఠశాల ముందు మురుగు నీటి దుర్వాసన విద్యార్థులను అనారోగ్యానికి గురి చేస్తోంది. ఇక్కడ 24 మంది విద్యార్థులుండగా అమ్మ ఆదర్శ కమిటీలో వంటశాల, మూత్రశాలల నిర్మాణం గోడలకే పరిమితమైంది. పట్టణంలోని మురుగు నీరు ఈ కాలువ నుంచే ప్రవహిస్తోంది. ఓదెల మండలం హరిపురం ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు సంచరిస్తున్నాయి. శ్మశాన వాటిక సమీపంలో బడి ఉండటం శవాలను కాల్చివేసే సమయంలో గదుల్లోకి పొగ వస్తుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. రెండేళ్లుగా 'మన ఊరు-మన బడి' పనులు ఎక్కడికక్కడే అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. జిల్లాలో 539 పాఠశాలల్లో 26,215 మంది విద్యార్థులు చదువుతున్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీటి, ఆట స్థలాలు అందుబాటులో లేవు. బడుల్లో ప్రహరీ లేకపోవడంతో పందులు, పశువులు సంచరిస్తున్నాయి. రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. వేసవిసెలవుల



తర్వాత నేడు పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి.


అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రెండేళ్ల క్రితం మన ఊరు-మన బడి కింద 191 పాఠశాలల్లో రూ.కోట్ల నిధులతో హడావుడిగా పనులు ప్రారంభించినా పావలా వంతు ప్రగతి పూర్తికాలేదు. మండలానికి రెండు ఆదర్శ పాఠశాలల్లో నిర్మాణం తప్పా మిగిలిన చోట్ల ముందడుగు పడలేదు. నిధుల కొరత, ఇతర కారణాలతో ప్రగతి ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల 531 పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పర్యవేక్షణలో చేస్తున్న ప్రగతిలో అదే నిర్లక్ష్యం కొనసాగుతోంది.

# అర్హత ఉన్నా రుణమాఫీ
# మాఫీకి నోచుకోని రైతన్న..?



హైదరాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ గందరగోళంగా మారింది. అర్హత ఉన్న రైతులు కూడా రుణమాఫీకి నోచుకోవటం లేదు.అడ్డగోలు నిబంధనలతో కోతలు పెడుతూ మెజారిటీ రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపిస్తున్నది. దీంతో ప్రభుత్వ తీరుపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు రుణమాఫీ ఎందుకు కాలేదు? అంటూ ప్రశ్నిస్తున్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రుణమాఫీఎందుకు కాలేదో చెప్పాలంటూ ఏఈవోలు, బ్యాంకు అధికారులను నిలదీస్తున్నారు. కొన్నిచోట్ల రైతులు బ్యాంకుల ముందు ధర్నాలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. మొన్న వరంగల్‌లో, నేడు ఆసిఫాబాద్‌లో రైతులు బ్యాంకులఎదుట ధర్నాకుదిగారు. రైతులకు సమాధానం చెప్పలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. పైనుంచి వచ్చిన జాబితా ప్రకారమే రుణమాఫీ చేస్తున్నామని చెప్తున్నారు. దీంతో రుణమాఫీ ప్రక్రియ రైతుల్లో గందరగోళం నింపింది. తమకు ఎందుకు రుణమాఫీ కాలేదో తెలియక రైతులు అయోమయానికి, ఆందోళనకు గురవుతున్నారు. రుణమాఫీకి సంబంధించి కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, ఇందులో 70 లక్షల మందికి రుణ ఖాతాలు ఉన్నాయని, వీరందరికీ రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. కానీ అమల్లోకి వచ్చేసరికి మాత్రం అర్హుల సంఖ్యలో అడ్డంగా కోతపెట్టేశారు. సీఎం చెప్పిన ప్రకారం 70 లక్షల మందికి రుణమాఫీ కావాలి. కానీ ప్రభుత్వం కేవలం 32 లక్షల మందికే రుణమాఫీ చేస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం ప్రభుత్వం అత్యంత కఠిన నిబంధనలు అమలు చేసినట్టు సమాచారం. అంటే దాదాపు అర్హులైన 40 లక్షల మంది రైతులకు రుణమాఫీలో ప్రభుత్వం మొండి చేయి చూపింది. రుణమాఫీకి పాస్ పుస్తకమే ప్రామాణికమన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆ తర్వాత అత్యంత కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా మూడు నిబంధనల ఆధారంగా రుణమాఫీని అమలు చేస్తున్నట్టు తెలిసింది. రేషన్‌కార్డు లేని కుటుంబాలకు రుణమాఫీ చేయడం లేదు. దీంతోపాటు ఆదాయ పన్ను చెల్లించే వారికి కూడా రుణమాఫీ జాబితాలో చోటు దక్కలేదు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రుణమాఫీలో ప్రభుత్వం చేయి చూపింది. ఈ మూడు నిబంధనల ఆధారంగా ఆయా కుటుంబాల్లోని ఒక్కరికి కూడా రుణమాఫీ చేయడం లేదు. ఈ మూడు నిబంధనల కారణంగానే మెజారిటీ రైతులు రుణమాఫీకి దూరమైనట్టు తెలిసింది.

# యువతలో మార్పు తెచ్చేందుకు
# 'మిషన్ పరివర్తన్'..




నల్లగొండ: డ్రగ్స్, గంజాయికి దూ రంగా ఉండేలా యువతలో మార్పు తెచ్చేందుకే 'మిషన్ పరివర్తన్' అని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నా రు. జిల్లా వ్యాప్తంగా గంజాయి తాగుతూ పట్టుపడిన 60మంది యువకులకు జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసశాఖ జిల్లాను గంజాయి, మాదక ద్రవ్యాల రహితంగా మార్చేందుకు 'మిషన్ పరివర్తన్' పేరుతో యువతలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నించడం గొప్ప విషయమన్నారు. మనిషి జీవితంలో 15-30 ఏళ్ల వయసు చాలా ముఖ్యమైనదని, జీవితాన్ని మలుచుకునే దశలో మాదక ద్రవ్యాలకు బానిసవడం ద్వారా జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్ల ల నడవడిక, వ్యవహార శైలిపై శ్రద్ధ చూపాలన్నారు. పిల్లలు వ్యసనాలకు బానిసలు కాకుండా తొలుత తల్లిదండ్రుల్లో అవగాహన రావాలన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసస్టేషన్ల పరిధిలో గంజాయి టెస్టింగ్ కిట్లను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి రోజూ డ్రంకెన్ డ్రైవ్‌లా గంజాయిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామ న్నారు. ఒకసారి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే ఆరు నెలల వరకు దాని ప్రభావం శరీరంలో ఉంటుందన్నారు.

గంజాయి తీసుకునేవారికి ఒకటి రెండుసార్లు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ పరీక్ష చేస్తామని, మళ్లీ మాదక ద్రవ్యాలు సేవించి పట్టుపడితే ఆరు నెలల వరకు జైలు శిక్ష ఉంటుందన్నారు. మాదక ద్రవ్యాలు విక్రయించినా, తీసుకున్నా డయల్ 100, మొబైల్ నంబర్ 8712670266కు గానీ,సంబంధిత పోలీసస్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారంఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం ప్రముఖసైక్రియాటిస్ట్ డాక్టర్ శివకుమార్ పలువీడియోల ద్వారా యువకులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏఎస్పీ రాములునాయక్, డీఎస్పీలు రమేష్, కొలను శివరాంరెడ్డి, సీఐలు డానియల్‌కుమార్, రవికుమార్, ఆర్‌ఐ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆ బ్రిడ్జి నిర్మాణంతో ఐదు గ్రామాలకు మార్గం సుగమ



ఏన్కూర్ : గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని ప్రధాన సమస్యలు పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి అప్పుడే ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలో ఎక్కువ కుటుంబాలు గిరిజనులు జీవనం సాగిస్తుంటారు. ఈ గ్రామానికి వెళ్లాలంటే గ్రామం వెలుపల పెద్దవాగు ప్రవేశిస్తుంది. వర్షాకాలం వచ్చిందంటే వాగు పొంగిపొర్లడంతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయి జనజీవనం స్తంభించిపోతుంది. ఈ మధ్యకాలంలో మేడేపల్లి గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు కంటికి కనబడేటట్లుగా ఓట్లు బహిష్కరించారు, సమస్యలు సాధించుకున్నారు అనే వార్త దిశ పేపర్లో ప్రచురణ అయ్యింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం గ్రామంలో ఉన్న సమస్యల పై ఫోకస్ పెట్టారు. ఇటీవల కాలంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ప్రత్యేక చొరవతో జిల్లా ఎంపీ రామ్ సహాయం రఘురామిరెడ్డి చేతుల మీదగా సుమారు నాలుగు కోట్ల రూపాయలు నిధులతో పెద్దవాగు పై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెస్సార్ కన్స్ట్రక్షన్ బ్రిడ్జి పనులను వేగవంతంగా చేసి రానున్న వర్షాకాలంలో గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్రిడ్జి పైన వెళ్లేందుకు పనులను వేగవంతం చేస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో కాలనీ నాచారం, మేడేపల్లి, గంగుల నాచారం తదితర గ్రామాలకు వర్షాకాలం అయినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించవచ్చు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బ్రిడ్జి నిర్మాణంతో వర్షాకాలం ఇబ్బందులు తొలగిపోతాయి.. వర్షా అప్పారావు మేడిపల్లి.. : ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి నిర్మాణం త్వరలో పూర్తవుతుంది. వర్షాకాలం వచ్చిందంటే మా ఇబ్బందులు అంతా అంతా కాదు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అధికారులు, ప్రజాప్రతినిధులు మా సమస్య పరిష్కరించినారు. వర్షాకాలం గ్రామస్తులు మండల కేంద్రానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెళ్లవచ్చు.

# నెలసరి సరిగ్గా రాని మహిళలు ఈ డైట్‌ను ఫాలో అయితే మంచిది..

## సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి..

పూర్వం స్త్రీలకు హార్మోన్ల సమస్యలు అంతగా ఉండేవి కావు. ఒక్కొక్కరు గంపెడు మంది పిల్లలను సహజసిద్ధంగా ప్రసవించేవారు. కానీ ఇప్పటి తరం వారు తీవ్రమైన హార్మోన్ల సమస్యలతో బాధపడుతున్నారు. నెలసరి సరిగ్గా రావడం లేదు. దీంతో సంతాన లోపం సమస్య మహిళల్లో పెరుగుతోంది. అలాగే చాలా లేటు వయస్సులో పెళ్లిళు జరుగుతున్నాయి. దీనికి తోడు పని ఒత్తిడి, ఆహారం వంటి అనేక కారణాల వల్ల మహిళలలో హార్మోన్ల సమస్య ఏర్పడి నెలసరి సరిగ్గా రావడం లేదు. దీనికి తోడు పీసీవోడీ వంటి సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇవన్నీ సంతానం కలిగేందుకు అవరోధాలుగా నిలుస్తున్నాయి. దీని వల్ల చాలా మంది మహిళలు తమకు సంతానం కలగడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే మహిళల్లో వచ్చే ఈ హార్మోన్ల సమస్యలకు అనేక కారణాలు ఉంటాయి.

**కారణాలు..:** ప్రస్తుతం చాలా మంది స్త్రీలకు థైరాయిడ్ సమస్య వస్తోంది. యుక్త వయస్సులో ఉన్న అమ్మాయిలు థైరాయిడ్ బారిన పడుతున్నారు. ఇది అలాగే కొనసాగుతుండడం వల్ల వారి సంతాన జీవితంపై ప్రభావం చూపిస్తోంది. దీంతో నెలసరి సరిగ్గా రావడం లేదు. అలాగే చాలా మంది ఆహారం, ఇతర కారణాల వల్ల అధిక బరువుతో బాధపడుతున్నారు. ఇది కూడా హార్మోన్ల సమస్యకు కారణమవుతోంది. పీసీవోఎస్ ఉన్న మహిళల సంఖ్య కూడా పెరుగుతోంది. చాలా మంది మహిళలు పీసీవోఎస్ కారణంగా సంతానాన్ని పొందలేకపోతున్నారు. అయితే ఈ సమస్యలు ఉన్న మహిళలు కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించాలి. వారు తగు పరీక్షలు నిర్వహించి వ్యాధులను నిర్ధారించి అందుకు అనుగుణంగా మందులను రాస్తారు.

**ఆహారం ముఖ్యం..:** వైద్యులు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ మహిళలు జాగ్రత్తలు పాటించాలి. కొవ్వు అధికంగా ఉండే ఆహారాలను, తియ్యని లేదా నూనె పదార్థాలను తినకూడదు. ఇవి బరువు పెరిగేలా చేస్తాయి. దీంతో మందులను వాడి కూడా ప్రయోజనం ఉండదు. హార్మోన్ల సమస్యలు తగ్గవు. కనుక ఆహారం విషయంలో కచ్చితంగా



నియమాలను పాటించాలి. అలాగే నెలసరి సరిగ్గా వచ్చేందుకు గాను అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా తాజా ఆకుకూరలను వారంలో కనీసం 3 సార్లు తినాలి. రోజూ ఏవైనా రెండు మూడు రకాల పండ్లను తింటుండాలి. తృణ ధాన్యాలు, చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. చియా సీడ్స్, అవిసె గింజలు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలతోపాటు బాదం, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా వంటి గింజలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవన్నీ మహిళల్లో నెలసరి సక్రమంగా వచ్చేలా చేస్తాయి. హార్మోన్ల సమస్యలను తగ్గిస్తాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి.

**శారీరక శ్రమ ఉండాలి..:** పనిచేసే మహిళలు అయితే కచ్చితంగా శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలి. కచ్చితంగా రోజూ 30 నిమిషాల పాటు కనీసం వాకింగ్ అయినా చేయాలి. ఇంటి పట్టున ఉండే మహిళలు ఇంట్లో పని మనుషులను పెట్టుకోకుండా తమ పనులను తామే చేసుకుంటే మేలు. దీంతో చాలా వరకు శారీరక వ్యాయామం జరుగుతుంది. ఇది శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. అలాగే థైరాయిడ్ ఉన్న మహిళలు కచ్చితంగా రోజూ డాక్టర్ సూచించినట్లుగా మందులను వాడాలి. థైరాయిడ్ మెడిసిన్‌ను వాడడం ఎట్టి పరిస్థితిలోనూ ఆపకూడదు. డాక్టర్ చెబితే తప్ప ఆ మందులను వాడడం మానేయకూడదు. ఇలా అన్ని రకాల సూచనలు పాటిస్తూ డైట్‌ను ఫాలో అయితే కచ్చితంగా మహిళల్లో ఉండే హార్మోన్ల సమస్యలు తగ్గుతాయి. నెలసరి సరిగ్గా వస్తుంది. దీంతో సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# ఉపాధి కూలీల వేతనాలలో కోత విధిస్తే సహించేది లేదు

## -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



మంథని : ఉపాధి కూలీల వేతనాలలో కోత విధిస్తే సహించేది లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. ముత్తారం మండలం హరిపురం గ్రామంలో జరుగుచున్న ఉపాధ హామీ పని ప్రదేశాలను సందర్శించి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ ఉపాది కూలీలు అడవిలోని గుట్టపైన బండరాళ్ల మధ్యన పనిచేస్తున్నారని అధికారులు పెట్టే కొలతల ప్రకారం కూలీలు పనిచేయలేకపోతున్నారని కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల స్థాయి ఉపాధి హామీ అధికారులు కూలీల వేతనాలలో కోతల విధిస్తున్నారని శ్రమను నమ్ముకొని రెక్కలను ముక్కలుగా చేసి ఎర్రటి ఎండలో బండరాల మధ్య శ్రమిస్తున్న కష్టజీవుల వేతనాలలో కోత విధిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే చెరువులలో పూడికతీత పనులను చేపట్టాలని కూలీలకు రోజువారి వేతనం 600 రూపాయలు ఇచ్చి పని దినాలు 200 రోజులు పెంచి కొలతలను తగ్గించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు కుమార్ తో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిపై వాకర్స్ వార్...!

- డిస్ట్రిక్ట్ 302 క్యాబినెట్ మీట్ లో మతోన్మాదం పై నిరసన
- అశ్రు నివాళి అర్పించిన వాకర్స్
- అసోసియేషన్ల బలోపేతానికి కృషి

తిరుపతి: మానవత్వం లేని పాక్ మతోన్మాద ఉగ్రవాదం పై డిస్ట్రిక్ట్ 302 వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ మీట్ లో వాకర్స్ సభ్యులు వార్ ప్రకటించారు. మంగళవారం తిరుపతి జిల్లా పుత్తూరు లోని వాకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో వాకర్స్ గవర్నర్ ఆర్ మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు ఆధ్వర్యంలో క్యాబినెట్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా కాశ్మీర్ ఘటనకు అశ్రు నివాళి అర్పించి, పాక్ ఉగ్రవాద మతోన్మాదం పై నిరసన వ్యక్తం చేశారు. కాశ్మీర్ ప్రహల్గాంలో పర్యాటకులను పాక్ ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్యగా అభివర్ణించారు. డిస్టిక్ 302 ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని అన్ని వాకర్స్ అసోసియేషన్ లో సకాలంలో ఎన్నికలు నిర్వహించి, ఇంటర్నేషనల్ వాకర్స్ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. సకాలంలో సభ్యత్వాలు పూర్తిచేసి, వాకర్స్ క్లబ్ బైలాస్ ప్రకారం ప్రతి సభ్యుడు వ్యవహరించాలన్నారు. నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత వాకర్స్ గవర్నర్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకుల సమక్షంలో బాధ్యతలు తీసుకోవాలన్నారు. జూన్ నెల 29న




జరగనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశాన్ని దిగ్విజయం చేయడానికి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సుదీర్ఘ%శీ%గా చర్చించారు. తిరుపతిలో జరగనున్న వాకర్స్ మీట్లో అన్ని వాకర్స్ అసోసియేషన్లు, క్లబ్బులు భాగస్వామ్యమై ఐకమత్యంతో విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ రావెళ్ల మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు, వాకర్స్ క్లబ్ నేతలు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, చల్లా ముని కృష్ణయ్య, కృష్ణంరాజు, కేఎల్ మూర్తి,రామచంద్ర రాజు, వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సుకుమార్ రాజు, సభ్యులు చంద్రమోహన్, నిరంజన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# తులసి ఆకులతో కషాయం ఇలా తయారు చేసి తరచూ తాగండి..

## ఎన్నో వ్యాధులను తగ్గించుకోవచ్చు..

సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరు జ్వరంతో కూడా బాధపడుతుంటారు. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఇలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. కరోనా సమయంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై కోవిడ్ మహమ్మారి ఎలాంటి ప్రభావం చూపించిందో అందరికీ తెలిసిందే. కనుక ఎప్పుడైనా సరే ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే రోగాలకు ఎలాంటి భయం చెందాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే ఒక కషాయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దీన్ని తయారు చేయడం చాలా సులభం. మన వంట ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ కషాయాన్ని తయారు చేసి తరచూ తాగవచ్చు. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇక ఆ కషాయం ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. తయారీ ఇలా..: నాలుగు గ్లాసుల నీటిలో అర టీస్పూన్ పసుపు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క, నాలుగైదు తులసి ఆకులు, కొన్ని మిరియాలు, 2 లవంగాలు, కొద్దిగా వాము, యాలకులు వేసి ఆ నీటిని స్టవ్‌పై పెట్టి బాగా మరిగించాలి. నీరు 2 గ్లాసులు అయ్యే వరకు మరిగిస్తే చిక్కని కషాయం రెడీ అవుతుంది. దీన్ని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. ఈ కషాయం చేయడం చాలా సులభం. ఒకసారి తయారు చేసి 4 రోజుల వరకు నిల్వ చేసి దాన్ని రోజూ కాస్త వేడి చేస్తూ తాగవచ్చు. ఇందులో వాడే పదార్థాలు అన్నీ సహజసిద్ధమైనవే. కనుక ఈ కషాయాన్ని తాగితే మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ కషాయాన్ని తాగితే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.

రోగ నిరోధక శక్తికి..: తులసి కషాయాన్ని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు,



జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యల నుంచి బాధపడుతున్న వారు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడే బదులు ఈ కషాయాన్ని తయారు చేసి రోజుకు 2 సార్లు తాగితే ఫలితం ఉంటుంది. తులసి కషాయాన్ని సేవిస్తుంటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకి పోయి గాలి సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఈ కషాయంలో విటమిన్లు ఎ, సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

జీర్ణ సమస్యలకు..: తులసి కషాయాన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతంఎంతో మేలు జరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలనుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. తులసి కషాయాన్ని తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ కషాయాన్ని తాగడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ కషాయం ఎంతో మేలు చేస్తుంది. ఈ కషాయాన్ని తరచూ సేవిస్తుంటే నోట్లోని బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా తులసి కషాయంతో అనేక లాభాలను పొందవచ్చు.

# అనంతపురంలో 'అమ్మ రాజీనామా' కథ..

## పాపకు ఏమీ కాని ఓ తల్లి లేఖ


అనంతపురం , , : అమ్మ రాజీనామా.. ఇది ఒక సినిమా పేరు.. కానీ రియల్ లైఫ్‌లోనూ ఓ తల్లి అమ్మ పదవికి రాజీనామా చేసింది. కొన్ని అనివార్య కారణాలతోనే అమ్మ పదవికి న్యాయం చేయలేకపోతున్నానని.. పొత్తిళ్లలో ఉండాల్సిన తన పసిపాపను తీసుకెళ్లి రోడ్డు పక్కన వదిలేసింది. శిశువుకు చక్కగా స్నానం చేయించి ఓ బేబీ బెడ్‌లో పడుకోబెట్టి రోడ్డు పక్కన ఉంచింది. తాను అమ్మ పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ఓ లేఖను రాసి.. అందులో తన పాపను రోడ్డుపై ఎందుకు అలా అనాథగా వదిలి వెళ్లాల్సి వచ్చిందో వివరించింది. ఆ లేఖలో చివరిగా రాసిన ఐదు పదాలు ఎమోషనల్‌గా ఉన్నాయి.అనంతపురంలోని విజయనగరం కాలనీ అది.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు. పసికందు ఏడుపు విని అక్కడికి వెళ్లిన స్థానికులు చిన్నారిని అక్కున చేర్చుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు పాపను తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చారు.. ఆ తర్వాత ఐసీడీఎస్ అధికారులు అక్కడికి వచ్చారు. చిన్నారిని తమ సంరక్షణలో ఉంచేందుకు తీసుకెళ్లారు. అయితే శిశువు దగ్గర తల్లిదండ్రులు రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.ఆ లేఖలో.. 'ప్రియమైన మేడం, సార్ గారికి నా నమస్కరాలు.. నా కూతుర్ని నేను పోషించలేను.. మీరే నా కూతురికి ఒక మంచి జీవితం ఇవ్వాలని కోరుకుంటూ.. మీ దగ్గర వదిలి వెళ్లిపోతున్నాను. తన జీవితం బాగుండాలి.. తనని మీరే బాగా చూసుకోవాలని వేడుకుంటున్నాను. నేను చనిపోతున్నాను. నా కూతుర్ని బాగా చూసుకోండి సార్ ప్లీజ్.. ఒక తల్లిగా నా ఆవేదన.. పాపకి ఏమీ కాని ఓ తల్లి' అంటూ ఓ నోట్‌ను ఆ చిన్నారి పాప పక్కనే వదిలేసి వెళ్లారు. పాపను రోడ్డు పక్కన వదిలేసి ఈ లేఖ ఉంచింది ఎవరు అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. దగ్గరలోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించే పనిలో ఉన్నారు. అలాగే అనంతపురం పోలీసులు పాప గురించి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికుల్ని అడిగి తెలుసుకుంటున్నారు.

# సాకేకు ప్రమోషన్



అనంతపురం : 2024 ఎన్నికల ఫలితాలతో డీలాపడిన వైసీపీలో పునరుత్తేజం తెచ్చేందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీలో పదవుల భర్తీ చేపడుతున్నారు. క్షేత్ర స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మించాలని భావిస్తున్న వైఎస్ జగన్.. ఆ క్రమంలో పలు స్థానాలకు ఇంఛార్జులను, సమన్వయకర్తలను నియమిస్తున్నారు. తాజాగా శింగనమల నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ను.. వైఎస్ జగన్ నియమించారు. 2024 ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి వీరాంజనేయులును వైఎస్ జగన్ బరిలో నిలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన జొన్నలగడ్డ పద్మావతిని కాదని.. వీరాంజనేయులను బరిలో దింపారు. టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసిన నేపథ్యం ఉన్న వీరాంజనేయులుకు టికెట్ ఇవ్వటం అప్పట్లో చర్చనీయాంశమైంది. అయితే టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ చేతిలో వీరాంజనేయులు ఓటమి పాలయ్యారు.అయితే తాజా రాజకీయ పరిస్థితుల్లో సాకే శైలజానాథ్‌ను శింగనమల వైసీపీ ఇంఛార్జిగా జగన్ నియమించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సాకే శైలజానాథ్ 2025 ఫిబ్రవరిలో వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. అప్పటి నుంచి వైసీపీ తరుపున కూటమి ప్రభుత్వ విధానాలపై గళమెత్తుతున్నారు. తాజాగా ఆయనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగిస్తూ జగన్ నిర్ణయించుకోవడం విశేషం. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ద్వారా సాకే శైలజానాథ్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. శింగనమల నుంచి 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేసి విజయం సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా కూడా పనిచేశారు.అయితే రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి దిగజారింది. ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అభ్యర్థులను కూడా బరిలో దింపలేని పరిస్థితికి చేరుకుంది. అయినప్పటికీ సాకే శైలజానాథ్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. 2022లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా సాకే శైలజానాథ్ పనిచేశారు. అయితే 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు శైలజానాథ్ టీడీపీలో చేరతారనే ప్రచారం జరిగింది. జేసీ దివాకర్ రెడ్డిని కలవడంతో సాకే శైలజానాథ్ టీడీపీలో చేరబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శింగనమల నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో వైఎస్ జగన్‌ను కలిసిన సాకే శైలజానాథ్ వైసీపీలో చేరారు

# బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్ రూరల్: బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త, సామజిక తత్వవేత, విశ్వగురువు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నా రు. వీరశైవ సమాజం అధ్వర్యంలో నిర్వహించిన బసవ జయంతి వేడుకలకు అయన హజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని మల్లికార్జున కాలనీలో గల బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ..కుల, మత, వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గోప్ప వ్యక్తి బసవేశ్వరుడు అన్నారు.అదేవిధంగా వీరశైవ సమాజం షాద్‌నగర్ అధ్యక్షుడు బోబ్బిలి ప్రవీణ్, గౌరవ అధ్యక్షుడు బస్వం, ప్రదాన కార్యదర్శి పట్వారి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది, చిన్నతనం లోనే శివపురణాం గాదాలను అవగతం చేసుకన్న మహనీయుడు బసవేశ్వరుడు అన్నారు. అయన సూచించిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. విశ్వగురువు బసవేశ్వరుడి జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం వీరశైవుల సహకరంతో ఘనంగా నిర్వహిస్తుడటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, మాజీ కౌన్సిలర్ చింటు, వీరేశం, వీరశైవ సమాజం, సభ్యులు పాల్గొన్నారు.

# ఎలా ఉండే మహేష్ .. ఎలా అయిపోయాడు..




సూపర్ స్టార్ మహేష్ బాబు టాలీవుడ్ స్టార్ హీరోలలో ఒకరు. ఆయన గ్లామర్‌కి ఎవరైన ఫిదా కావల్సిందే. కృష్ణ నటవారసుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మహేష్ తనదైన నటనతో స్టార్ హీరోగా ఎదిగాడు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు తన 29వ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇండియన్ సినిమా చరిత్రలోనే రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యంత భారీ చిత్రంగా రూపొందిస్తున్నారు. ఏకంగా 1000 కోట్ల బడ్జెట్ లో ఈ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ మూవీతని ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా రాజమౌళి అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. అయితే రాజమౌళి సినిమాలో హీరో లుక్ గత సినిమాల కన్నా భిన్నంగా ఉంటుందనే విషయం మనకు తెలిసిందే. ఇప్పుడు మహేష్ బాబు లుక్ ఎలా ఉంటుందనే చర్చ గత కొన్ని రోజులుగా నడుస్తుంది. ఈ క్రమంలో మహేష్ బాబు లేటెస్ట్ లుక్ లీక్ అయింది. ఇందులో హెయిర్, గడ్డం పొడవుగా కనిపిస్తున్నాయి. లేటెస్ట్ లుక్ మాత్రం ఫ్యాన్స్ కి షాకింగ్ గా ఉంది. అసలు అక్కడ ఉన్నది మహేష్ బాబా, ఇంకెవరా అని ఒక్కసారి ఆలోచనలో పడ్డారు సూపర్ స్టార్ ఫ్యాన్స్ . ఎంతో హ్యాండ్సమ్ గా కనిపించే మహేష్ ఈ లుక్ లో బీస్ట్ లాగా ఉన్నాడని, గుర్తు పట్టకుండా మారాడని కొందరు కామెంట్ చేస్తున్నారు. కొందరు ఫ్యాన్స్ అయితే మహేష్ లుక్ చూసి సింహాన్ని దగ్గర నుంచి చూస్తున్నట్లు ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైన కూడా మహేష్ లుక్ సోషల్ మీడియాలో వైల్డ్ ఫైర్ లాగా వ్యాపించింది. ఇక సినిమా విషయానికి వస్తే చిత్రాన్ని రాజమౌళి ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఆఫ్రికా అడవుల్లో మహేష్ తిరుగుతూ ప్రాణాంతక వ్యాధికి మెడిసిన్ తీసుకువచ్చే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు అర్ధం అవుతుంది. రామాయణంలో లక్ష్మణుడిని కాపాడేందుకు హనుమంతుడు సంజీవని పర్వతాన్ని తీసుకువస్తారు. ఆ పాయింట్ ఇన్స్పిరేషన్ తో విజయేంద్ర ప్రసాద్ ఈ కథ రాసినట్లు చెప్పుకొస్తున్నారు. ఒడిశాలో తొలి షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం రెండో షెడ్యూల్ మరి కొద్ది రోజులలో జరుపుకోనుంది.

# 'బలగం' వేణుకి 'ఎల్లమ్మ' కష్టాలు.. మోక్షమెప్పుడో?



%వశ్రీశ్రీఖఎఖ వీశీజఱవ% ఎ 'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్న దర్శకుడు వేణు యెల్దండి. తన తదుపరి చిత్రం కోసం కసరత్తులు ప్రారంభించిన విషయం తెలిసిందే. వేణు తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ' అనే చిత్రం రాబోతుండగా.. ఈ సినిమాలో కథానాయకుడిగా నితిన్ నటిస్తున్నాడు. ఈ చిత్రానికి దిల్ రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్యంలో గ్రామదేవతల చుట్టూ తిరిగే సోషల్‌డ్రామా ఇదని సమాచారం. అయితే ఈ సినిమాకు ఇప్పటివరకు కథానాయిక ఒకే అవ్వలేదు. మొదట ఈ మూవీలో సాయిపల్లవిని ఎల్లమ్మ కోసం అనుకున్నారు. సాయి పల్లవి కూడా కథలోని కొత్తదనం, భావోద్వేగాలు నచ్చడంతో వెంటనే ఒకే కూడా చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే అనుకొని కారణాల వలన సాయి పల్లవి మధ్యలోనే తప్పుకుంది. అనంతరం కీర్తి సురేష్‌ని ఎల్లమ్మ కోసం సంప్రదించగా.. పాత్ర బాగా ఉన్న డేట్స్ కుదరకపోవడంతో చేయలేనని చెప్పిందంట.. ఆ తర్వాత శ్రీలీలని తీసుకుందామంటే నితిన్‌తో ఇప్పటికే రెండు సినిమాలు చేయడంతో వద్దనుకున్నారు మేకర్స్. అయితే తాజాగా మళ్లీ హీరోయిన్‌ని వెతికే పనిలో పడ్డారు మేకర్స్. ఒక అణచివేతకు గురైన సమాజానికి చెందిన పాడే బృందం యొక్క భావోద్వేగ ప్రయాణాన్ని అన్వేషించేదే ఈ సినిమా అని తెలుస్తుంది. కథ వారి ఆకాంక్షలను, పోరాటాలను చిత్రీకరిస్తుంది. ఈ చిత్రం కథ ఆధ్యాత్మిక అంశాన్ని జోడించి యెల్లమ్మ దేవత చుట్టూ కేంద్రీకృతమై ఉంది అని అందుకే సరైన కథానాయిక కోసం వేణు వెతుకుతున్నాడని సమాచారం.

# 'రాధే శ్యామ్' దర్శకుడితో వరుణ్ తేజ్ మూవీ.?



టాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన మెర్లపాక గాంధీ దర్శకత్వంలో ఒక హర్రర్-కామెడీ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కొరియన్ కనకరాజు' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా ఈ ఇండో-కొరియన్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నాయి. ఇదిలావుంటే.. తాజా సమాచారం ప్రకారం వరుణ్ తేజ్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశలు ఉన్నట్లు తెలుస్తుంది. టాలీవుడ్ దర్శకుడు రాధాకృష్ణతో కలిసి పనిచేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాధాకృష్ణ గతంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'రాధే శ్యామ్' చిత్రానికి దర్శకత్వం వహించారు. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. 'రాధే శ్యామ్' విడుదల తర్వాత రాధాకృష్ణ తన తదుపరి చిత్రం గురించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఇప్పుడు వరుణ్ తేజ్‌కు ఆయన ఒక అందమైన ప్రేమకథను వినిపించారని సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఈ కథ వరుణ్ తేజ్‌ను ఎంతగానో ఆకట్టుకుందని సమాచారం. ప్రస్తుతానికి ఇది కేవలం ఊహాగానం మాత్రమే. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుందో అధికారికంగా తెలియాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, వరుణ్ తేజ్ మరియు రాధాకృష్ణ కాంబినేషన్‌లో ఎలాంటి చిత్రం వస్తుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అందానికి రక్ష



ఎండలతో ఆరోగ్యమే కాదు.. అందం కూడా దెబ్బతింటుంది. బయట అడుగుపెడితే చాలు.. చర్మం కందిపోయి నల్లగా మారుతుంది. సన్‌స్క్రీన్ లోషన్ రాసుకున్నా.. అంతంత మాత్రమే ప్రభావం చూపుతుంది. అందుకే, ఆహారంలో కొన్ని పదార్థాలను చేర్చుకుంటే.. అందాన్ని ఎంచక్కా కాపాడుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. %టమాటాల్లో 'లైకోపీన్' అనే యాంటి ఆక్సిడెంట్ ఎక్కువగా లభిస్తుంది. ఇది అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడటంలో ఆలుగడ్డలు ముందుంటాయి. వీటిలో ఉండే పిండి పదార్థాలు ఎండలకు చర్మం కందిపోకుండా రక్షిస్తాయి. శరీరానికి కొత్త మెరుపును తీసుకొస్తాయి.కాబట్టి, ఈ కాలంలో ఆలుగడ్డ – టమాటాను మెనూలో భాగం చేసుకోండి. ఈ రెండిటికీ ఆలివ్ నూనెను జత చేస్తే.. మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయి. స్ట్రాబెర్రీ, దానిమ్మ, జామ వంటి పండ్లలో ఉండే పోషకాలు.. ఎండల్లో చర్మం నల్లగా మారకుండా కాపాడతాయి. దానిమ్మలో పుష్కలంగా దొరికే ఎలాజిక్ ఆమ్లం.. సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలను అడ్డుకుంటుంది. చర్మంలో కొత్త కణాలను ఉత్పత్తి చేసి.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. స్ట్రాబెర్రీలో ఉండే విటమిన్ సి, జామ పండులో ఉండే యాంటి ఆక్సిడెంట్లు ఎండ నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. చర్మ క్యాన్సర్, ఇతర సమస్యలు రాకుండా కాపాడతాయి. ఇవేకాకుండా.. కివీ, యాపిల్, పుచ్చకాయ వంటి పండ్లు కూడా చర్మానికి రక్షణగా నిలుస్తాయి. టీ, కాఫీలు ఎక్కువగా తాగితే.. వేడి చేస్తుందని అంటారు. కాబట్టి, ఈ వేసవిలో గ్రీన్ టీకి షిఫ్ట్ అయిపోండి. ఇందులోని పోషకాలు ఆరోగ్యానికి, ఫిట్‌నెస్‌కు సాయపడటంతోపాటు ఎండ నుంచీ తగిన రక్షణ కల్పిస్తాయి. ముఖ్యంగా గ్రీన్ టీలో ఉండే ట్యానిక్ ఆమ్లం, ఇతర సమ్మేళనాలు..ఎండ కారణంగా చర్మం కందిపోకుండా కాపాడతాయి. అంతేకాదు.. గ్రీన్ టీ తాగే వారిలో సన్‌బర్న్ సమస్య చాలా తక్కువగా ఉంటుందని పలు పరిశోధనల్లోనూ తేలింది.


# ఉత్తరాంధ్రలో కోలుకొనేది ఎలా?



విశాఖపట్టణం, : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్రలో కోలుకునే పరిస్థితులు కనిపించడం లేదు. అక్కడి నేతలు కూడా పెద్దగా యాక్టివ్ గా లేరు. శాసనమండలిలో నేతగా ఉన్న బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్ మినహా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల నుంచి ఏ వైసీపీనేత వాయిస్ వినిపించడం లేదు. ఎందుకో తెలియదు కానీ.. మొదటి నుంచి అంటే ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి సౌండ్ లేకుండా పోయింది. తమ్మినేని సీతారాం, ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్ తో పాటు పలువురు కీలక నేతలు ఈ ప్రాంతంలో ఉన్నప్పటికీ వారు పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో అసలు ఉత్తరాంధ్రలో పార్టీ ఉందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి ఉత్తరాంధ్రలో 2019 ఎన్నికల్లో గణనీయమైన ఫలితాలను సాధించిన ఫ్యాన్ పార్టీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి పూర్తిగా డీలా పడిపోయింది. విశాఖను రాజధానిగా ప్రకటించినప్పటికీ అక్కడి ప్రజలు ఏ మాత్రం సానుకూలంగా వైసీపీ పక్షాన నిలవలేదు. భూ కబ్జాలు, ఆక్రమణలతో పాటు అనేక విషయాలు పార్టీకి ఓటమిని తెచ్చి పెట్టాయన్న అభిప్రాయం వైసీపీలోనే వ్యక్తమవుతుంది. ఇచ్ఛాపురం నుంచి విశాఖ వరకూ కూటమి పార్టీలు దాదాపుగా క్లీన్ స్వీప్ చేశాయనే చెప్పాలి. శ్రీకాకుళంలో పది, విజయనగరంలో తొమ్మిది, విశాఖలో పదిహేను శాసనసభ నియోజకవర్గాలు ఉండగా మొత్తం ముప్పయి నాలుగు స్థానాలుండగా మొన్నటి ఎన్నికల్లో కూటమికి మూడు జిల్లాల్లో ముప్పయి రెండు స్థానాలు రాగా, వైసీపీకి కేవలం రెండు స్థానాలు మాత్రమే వచ్చాయి. అది కూడా ఎస్.టి నియోజకవర్గాలే కావడం గమనార్హం. ఈసారి ఈప్రాంతంలో నియోజకవర్గాలు పెరిగే అవకాశముంది.ఇటీవల మాజీ మంత్రి కన్నబాబును ఉత్తరాంధ్ర జిల్లాలకు జగన్ కన్వీనర్ గా నియమించారు.

అయితే ఈ ప్రాంతంలో ఎక్కువ మంది సీనియర్ నేతలుండటంతో వారిని కలుపుకుని పోవడం కూడా కన్నబాబుకు కష్టంగా మారిందంటున్నారు. అదే సమయంలో సీనియర్ నేతలు ఎవరూ పార్టీకి కష్టపడి పనిచేసి పూర్వ వైభవం తేవాలన్న ఉద్దేశ్యంలో అయితే మాత్రం లేరనే అర్ధమవుతుంది. తమకు విశ్రాంతి దొరికిందని ఇంట్లోనో, లేక హైదరాబాద్ లోనో విశ్రాంతి తీసుకుంటున్నారు తప్పించి పార్టీని తిరిగి నిలబెట్టే ప్రయత్నం చేయడం లేదు. కూటమి పార్టీల్లో ఉన్న లొసుగులను కూడా వారు తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేయడం లేదంటే వారు ఎంతటి నిరాసక్తతలో ఉన్నారో చెప్పకనే అర్ధమవుతుంది. విశాఖపట్నంలో అతి తక్కువ ధరకు భూములను కొత్తకంపెనీకి అప్పజెప్పినా కనీసం ఉద్యమం చేయాలన్న ధ్యాస వారిలో కనిపించ లేదంటే వారు ఏ పరిస్థితుల్లో ఉన్నారో అర్ధమవుతుంది. అధికారంలో ఉండగా అంతా మాదే అన్నట్లు వ్యవహరించిన వారు సయితం ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. ఈ పరిస్థితిపై కనీసం వైఎస్ జగన్ కూడా ఫోకస్ పెట్టడం లేదు. వస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ గాలి వీస్తుందని, ఒక ప్రాంతంలో వచ్చి మరొక ప్రాంతంలో మరొకలా ఉండదని జగన్ భావించి లెక్కలు వేసుకుని మౌనంగానే ఉంటున్నారని తెలిసింది. జగన్ కామ్ గా ఉన్న వైనాన్ని చూసి నేతలు ఎవరూ బయటకు అస్సలు రాకపోవడంతో ఉత్తరాంధ్రలో వైసీపీ పూర్తిగా పడకేసిందన్నది వాస్తవం.

# 11 నిమిషాలు చాలు



వాకింగ్.. వ్యాయామంలో 'కింగ్'గా గుర్తింపు పొందింది. అనేక పరిశోధనల ఆధారంగా.. ఆరోగ్యానికి, దీర్ఘాయువుకు నడకను మించింది లేదని తేలింది. అయితే.. దీని ప్రయోజనాలను పొందడానికి మైళ్లకు మైళ్లు నడవాల్సిన అవసరం లేదని మరొక అధ్యయనం తేల్చింది. నడక కోసం రోజుకు 11 నిమిషాలు కేటాయిస్తే.. ఆరోగ్యానికి భరోసా దక్కుతుందని బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం వెల్లడిస్తున్నది. ఇందులోభాగంగా, మూడు కోట్ల మందికి సంబంధించిన 196 పీర్-రివ్యూడ్ ఆర్టికల్స్ నుంచి డేటాను విశ్లేషించారు. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారి శారీరక శ్రమ, ఆరోగ్యం మధ్య ఉన్న సంబంధాన్ని పరిశోధకులు ప్రత్యేకంగా పరిశీలిం చారు. డేటాను విశ్లేషించిన తర్వాత అనేక ఆసక్తికర విషయాలను కనుగొన్నారు. వారానికి 75 నిమిషాలు చురుకైన నడకతో వ్యాయామం చేసేవారిలో ముందస్తు మరణాలు 23 శాతం తక్కువగా ఉన్నట్టు వెల్లడించారు. వీరిలో హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం 17 శాతం, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఏడు శాతం తగ్గుతుందని తేల్చారు. వారానికి 75 నిమిషాలు అంటే.. రోజుకు కేవలం 11 నిమిషాలు స్థిరమైన వేగంతో నడవడంవల్ల.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అయితే, 11 నిమిషాలు దాటిన తర్వాత నడవడం మానేయాలని కాదనీ, రోజుకు కనీసం 5,000 అడుగుల కంటే ఎక్కువ నడిస్తేనే ప్రయోజనం ఉంటుందని అంటున్నారు. ఫిట్‌నెస్ కోసం నడక అలవాటు చేసుకోవాలనుకుంటే, రోజుకు 5,000 లకు పైగా అడుగులు వేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని సూచిస్తున్నారు.



# తెలంగాణ బ్రాండ్ తోనే

# మామిడి ఎగుమతులు

హైదరాబాద్, ,: తెలంగాణ మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో పండించే మామిడి పండ్లను శుద్ధి చేసి, తెలంగాణ బ్రాండ్ పేరుతో రైతులే నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉద్యానశాఖ రూ.35 కోట్లతో సమగ్ర ప్రతిపాదనలు రూపొందించింది. తెలంగాణ మామిడికి అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉంది. రాష్ట్రంలో ఏటా సుమారు ఆరు వేల టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుండగా.. అందులో వెయ్యి టన్నుల వరకు ప్రైవేటు కంపెనీల ద్వారా ముంబై, బెంగళూరుల మీదుగా విదేశాలకు ఎగుమతి అవుతోంది. ఈ క్రమంలో మధ్యవర్తులు లాభాలు గడిస్తుండటంతో, రైతులకు సరైన ఆదాయం అందడం లేదు.ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఎగుమతులకు అవసరమైన అత్యాధునిక శుద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. దీనిలో భాగంగా, మామిడిపై ఉండే పురుగులను తొలగించే రేడియేషన్ ప్రక్రియ కోసం రూ.24 కోట్లతో అటామిక్ రీసెర్చ్ ఎనర్జీ యంత్రం, పండ్లను మెరిసేలా చేసే వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు రూ.5 కోట్లు, మామిడిని మగ్గబెట్టే హాట్‌వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు రూ.3 కోట్లు, నిల్వ కోసం కోల్డ్ రూమ్స్‌కు రూ.4 కోట్లు మరియు ఇంటిగ్రేటెడ్ ప్యాకింగ్ కోసం రూ.2 కోట్లు కేటాయించనున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా బాటసింగారం పండ్ల మార్కెట్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ ప్యాక్‌హౌస్‌లను ఏర్పాటు చేస్తారు. భవిష్యత్తులో కోహెడ అంతర్జాతీయ మార్కెట్ ప్రారంభమయ్యాక అక్కడ కూడా పదికి పైగా అత్యాధునిక ప్యాక్‌హౌస్‌లను నెలకొల్పాలని ఉద్యానశాఖ యోచిస్తోంది. ఈ చర్యల ద్వారా తెలంగాణ మామిడి రైతులు నేరుగా అంతర్జాతీయ మార్కెట్‌లోకి ప్రవేశించి అధిక లాభాలు పొందడానికి అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా, తెలంగాణ మామిడి బ్రాండ్ కు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215